అనంతపురం/శ్రీ సత్యసాయి
తెలుగు జాతీయ దినపత్రిక
వార్త
గురువారం 18 సెప్టెంబర్ 2025 పేజీలు : 04

మహిళల ఆరోగ్యానికి తొలి ప్రాధాన్యం

- ఎంపీ అంబికా లక్ష్మీనారాయణ

అనంతపురం, సెప్టెంబర్ 17 ప్రభాతవార్త

సృష్టికి మూలమైన స్త్రీ ఆరోగ్యంగా ఉంటేనే సమాజం సుభిక్షంగా ఉంటుందని అనంతపురం ఎంపీ అంబికా లక్ష్మీనారాయణ అన్నారు. ఈ విషయాన్ని దృష్టిలో పెట్టుకొని కేంద్ర ప్రభుత్వ సహకారంతో కూటమి ప్రభుత్వం స్వస్త్ నారీ స్వశక్త్ పరివార్ అభియాన్ పథకాన్ని అత్యంత ప్రతిష్టాత్మకంగా చేపట్టిందని ఆయన పేర్కొన్నారు. జిల్లా వైద్య ఆరోగ్య శాఖ ఆధ్వర్యంలో అనంతపురంలోని ప్రభుత్వ సర్వజనాస్పత్రిలోని సర్జికల్ కాన్ఫరెన్స్ హాలులో బుధవారం ఏర్పాటు చేసిన స్వస్త్ నారీ స్వశక్త్ పరివార్ అభియాన్ పథకం ప్రారంభోత్సవానికి ఎంపీ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఆర్.ఎం.ఓ డాక్టర్ గుజ్జల హేమలత, అనంత మిల్క్ బ్యాంక్ డైటీషన్ బోయ సాయిపల్లవి, ఫ్యామిలీ కౌన్సిలర్ డా.రాధ, మిల్క్ బ్యాంక్ స్టాఫ్ నర్స్ సుకన్య, రమాదేవి, నోడల్ ఆఫీసర్ భాస్కర్ రావు, పీడీయాట్రిషన్ డాక్టర్ ప్రవీణ్, ల్యాబ్ టెక్నీషియన్ మండోజీ షాహిద్ ఖాన్, సైకియాట్రిక్ డీఈఓ రవితేజ మిల్క్ బ్యాంక్ ఎం.ఎన్.ఓ కృష్ణ ఎంపీకి పుష్పగుచ్ఛాలు అందించి ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఎంపీ మాట్లాడుతూ.. నేటి నుంచి వచ్చేనెల 2వ తేదీ వరకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు సంయుక్తంగా కలసి మహిళల ఆరోగ్యం కోసం నిర్వహిస్తున్న 'స్వస్త్ నారీ సశక్త్ పరివార్ అభియాన్' కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. స్త్రీ ఆరోగ్యంగా ఉండాలని, అప్పుడే కుటుంబం మొత్తం ఆరోగ్యంగా ఉంటుందని, స్త్రీ సమాజంలో ఒక తల్లిగా, చెల్లిగా, కూతురిగా ఎంతో ముఖ్య భూమిక పోషిస్తూ ఉంటారని, అందుకే ఆమె ఆరోగ్యం ఎంతో ముఖ్యమని తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రతి మహిళని ఆరోగ్య పరంగా వైద్య పరీక్షలు చేయాలని, వాటి ఆధారంగా ఏరకమైన వ్యాధులు ఏ ప్రాంతంలో ఎక్కువగా ఉన్నాయో, ఏ వ్యాధులతో ఇబ్బంది పడుతున్నారో తెలుసుకొని వాటి ఆధారంగా వైద్య సేవలు అందేలా చర్యలు తీసుకోవాలన్నారు. పార్లమెంట్ పరిధిలో ఆసుపత్రులకు అవసరమైన అన్ని రకాల సదుపాయాలు ఏర్పాటు కోసం తన వంతు కృషి చేస్తున్నట్లు తెలిపారు. ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఈ పథకాన్ని ప్రతి మహిళా సద్వినియోగం చేసుకోవాలని ఆర్.ఎం.ఓ డాక్టర్ గుజ్జల హేమలత అన్నా. జిల్లాలో ఉన్న అన్ని గ్రామీణ, పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు, ఆరోగ్య ఉప కేంద్రాలు, కమ్యూనిటీ ఆసుపత్రులు, ఏరియా ఆసుపత్రులలో 15 రోజుల పాటు మహిళలకు వైద్య పరీక్షలు, వైద్య సేవలు అందించడం జరుగుతుందని డీ.ఎం.హెచ్.ఓ ఈబీ దేవి తెలిపారు. ప్రభుత్వ వైద్య కళాశాల ప్రిన్సిపాల్, ప్రభుత్వ సర్వజన ఆసుపత్రి సూపరిండెంట్, డిసిహెచ్ఎస్, ఐసిడిసి ప్రాజెక్ట్ డైరక్టర్ మాట్లాడుతూ మహిళల ఆరోగ్యం కోసం ప్రభుత్వం ఏర్పాటు చేసిన ఈ కార్యక్రమాన్ని వైద్య శాఖలో అన్ని విభాగాలలో సమన్వయం చేసుకుంటూ ఆరోగ్య సేవలు అందిస్తూ ప్రజలకు మెరుగైన వైద్యం అందించేందుకు కృషి చేస్తున్నామని తెలిపారు. ఈ సందర్భంగా ఆరోగ్య అవగాహన కోసం అనంత మిల్క్ బ్యాంక్ ఉద్యోగులు సాయిపల్లవి, సుకన్య, రాధ సహా సిబ్బంది ఏర్పాటు చేసిన ఎగ్జిబిషన్ ను ఎంపీ, అధికారులు సందర్శించి సంతృప్తి తెలిపారు.

ఎంపీ అంబికా లక్ష్మీనారాయణకు స్వాగతం పలుకుతున్న ఆస్పత్రి సిబ్బంది



పేదల ఆరోగ్యానికి కూటమి ప్రభుత్వం అండ

- 26 మందికి రూ. 29 లక్షల ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కుల పంపిణీ

సీఎం సహాయనిధి చెక్కులు లబ్ధిదారులకు పంపిణీ చేస్తున్న ఎమ్మెల్యే సురేంద్రబాబు, ఎమ్మెల్యేను సన్మానించిన లబ్ధిదారులు

కళ్యాణదుర్గం, సెప్టెంబర్ 17 ప్రభాతవార్త:

నిరుపేదల అనారోగ్యాలకు ప్రైవేటు ఆసుపత్రులలో ఆరోగ్య చికిత్సలు చేయించుకున్న లబ్ధిదారులకు ముఖ్యమంత్రి సహాయ నిధి నుండి ఆర్థిక సహాయం అందించడం ద్వారా పేదల ఆరోగ్యానికి భరోసా ఇవ్వడమే కూటమి ప్రభుత్వ లక్ష్యమని కళ్యాణదుర్గం ఎమ్మెల్యే సురేంద్రబాబు పేర్కొన్నారు. బుధవారం ప్రజావేదిక వేదికగా 26 మంది లబ్ధిదారులకు రూ. 29 లక్షల ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కులను ఎమ్మెల్యే చేతుల మీదుగా ఆయా మండల నాయకుల ఆధ్వర్యంలో పంపిణీ చేశారు. ఈ సందర్భంగా గుండె సంబంధిత వ్యాధులకు లక్షలు వెచ్చించిన అనారోగ్య బాధ్యతలకు రూ. 23 లక్షల మేరకు ఆర్థిక ప్రయోజనాలు అందించడం పట్ల లబ్ధిదారులు సంతోషం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా పలువురు లబ్ధిదారులు మాట్లాడుతూ అసలే పేదరికంతో అనారోగ్యానికి గురి అయిన సందర్భంలో ప్రభుత్వం తోడుగా నిలిచి విలువైన వైద్య సేవలకు సహకరించి ఆర్థిక సహాయం అందించిన రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడుకు, స్థానిక ఎమ్మెల్యే అమిలినేని సురేంద్రబాబు కృషికి తాము ఎల్లవేళలా రుణపడి ఉంటామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమానికి కళ్యాణదుర్గం గోళ్ళ మండల కన్వీనర్ వెంకటేశులు వ్యాఖ్యాతగా వ్యవహరించగా, బ్రహ్మసముద్రం జడ్పిటిసి ప్రభావతమ్మ, మార్కెట్ కమిటీ చైర్మన్ బోయ లక్ష్మీదేవి రమేష్, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ రాజశేఖర్, మండల కన్వీనర్లు ధనుంజయ శ్రీరాములు టిఆర్ తిప్పేస్వామి, శివన్న వివిధ మండలాల నుండి వచ్చిన నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

మెడికల్ కళాశాలలను ప్రైవేట్ పరం చేస్తే
చరిత్ర హీనుడుగా చంద్రబాబు నిలవడం ఖాయం

- మాజీ ఎమ్మెల్యే విశ్వేశ్వర్‌రెడ్డి విమర్శ

విలేకర్ల సమావేశంలో మాట్లాడుతున్న మాజీ ఎమ్మెల్యే విశ్వేశ్వర్‌రెడ్డి

అనంతపురం సిటీ, సెప్టెంబర్ 17 ప్రభాతవార్త

రాష్ట్రంలో వైసిపి హయాంలో నిర్మించిన ప్రైవేట్ మెడికల్ కళాశాలలను పిపిపి విధానంలో అప్పగిస్తే ప్రైవేట్ పరం చేస్తే చంద్రబాబునాయుడు చరిత్ర హీనుడుగా నిలిచిపోవడం ఖాయమని మాజీ ఎమ్మెల్యే విశ్వేశ్వర్‌రెడ్డి విమర్శించారు. జిల్లా వైసిపి కార్యాలయంలో మంగళవారం ఆయన విలేకర్ల సమావేశంలో మాట్లాడుతూ.. రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత మెడికల్ కళాశాలలు ప్రైవేట్ పరం చేస్తూ తీసుకున్న నిర్ణయం దుర్మార్గ కరమన్నారు. 1991లో రాష్ట్రంలో ప్రైవేట్ మెడికల్ కళాశాలల ఏర్పాటుకు అప్పటి ప్రభుత్వం ప్రయత్నిస్తే ప్రజా ఉద్యమాలు చేపట్టడంతో అప్పటి ముఖ్యమంత్రి రాజీనామా చేయాల్సిన పరిస్థితి ఏర్పడిందన్నారు. నేడు అందుకు భిన్నంగా వైసిపి హయాంలో నాటి ముఖ్యమంత్రి వైఎస్‌జగన్‌మోహన్‌రెడ్డి ప్రభుత్వ ఆధ్వర్యంలో ప్రతి పార్లమెంట్‌కు ఒక మెడికల్ కళాశాల నిర్మాణాన్ని ప్రారంభించి ఐదేళ్ల పాలనలోనే ఐదు కళాశాలలను పూర్తి చేసి ప్రారంభించడం చారిత్రాత్మకం అన్నారు. మిగిలిన కళాశాలల నిర్మాణం కూడా వేగవంతంగా చేపట్టారన్నారు. అలాంటి కళాశాలలను కొనసాగించకుండా నిర్వాహణ భారం పేరిట ప్రైవేట్ పరం చేసే ప్రయత్నం వెనుక పెద్ద స్కాం ఉందని ఆయన ఆరోపించారు. ఉచిత వైద్య సేవలు ప్రభుత్వ బాధ్యతగాభావించి వైసిపి హయాంలో మెడికల్ కళాశాలల నిర్మాణంతోపాటు వందల పడకల ఆసుపత్రుల నిర్మాణాలను కూడా నాడునేడు కార్యక్రమం ద్వారా ప్రారంభించామన్నారు. వీటిని విస్మరించి నేడు సీఎం చంద్రబాబునాయుడు మెడికల్ కళాశాలలను ప్రైవేట్ పరం చేస్తుంటే దానికి మద్దతుగా మంత్రులు వితండ వాదం చేస్తూ లేనివి ఉన్నట్లు చూపిస్తుండటం వల్ల ఎవరికి

మిగతా 2లో...

డిఎస్సీ నియామకాలపై జిల్లా కలెక్టర్లు, ఎస్పీలతో సీఎస్ వీడియో కాన్ఫరెన్స్

అనంతపురం కలెక్టరేట్ సెప్టెంబర్ 17 ప్రభాతవార్త

ఏపీ సచివాలయంలోని సిఎస్ కాన్ఫరెన్స్ హాల్ నుంచి బుధవారం సాయంత్రం డిఎస్సీ నియామకాలపై జిల్లా కలెక్టర్లు, ఎస్పీలతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె.విజయానంద్ సమీక్ష నిర్వహించారు. అనంతపురం నగరంలోని ఆర్.అండ్.బి అతిథి గృహం నుంచి వీడియో కాన్ఫరెన్స్ లో జిల్లా కలెక్టర్ ఓ.ఆనంద్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఈనెల 19వ తేదీన అమరావతిలో మెగా డీఎస్సీ 2025లో ఎంపికైన అభ్యర్థులకు నియామక పత్రాలు అందించే కార్యక్రమం నిర్వహిస్తుండగా, అందుకు సంబంధించి జిల్లాలో అన్ని ఏర్పాట్లు పూర్తి చేయడం జరిగిందన్నారు. జిల్లా నుంచి 45 బస్సులు ఏర్పాటు చేశామని, అందులో అభ్యర్థులు మరియు వారి కుటుంబ సభ్యులు, విద్యా శాఖ అధికారులు మొత్తం 2,100 మంది వరకు అమరావతికి వెళ్లేందుకు ఏర్పాట్లు చేశామన్నారు. జిల్లా కేంద్రంలోని పీవీకేకే కళాశాల నుంచి గురువారం ఉదయం అమరావతికి బస్సులు బయలుదేరడం జరుగుతుందని, అక్కడ అభ్యర్థులు రిజిస్ట్రేషన్ చేసుకుని, బ్రేక్ ఫాస్ట్ పూర్తి చేసుకుని బయలుదేరుతారన్నారు. అనంతపురం నుంచి గుత్తి, డోన్, కర్నూలు, దోర్నాల, నరసరావుపేట మీదుగా గురువారం సాయంత్రానికి గుంటూరు చేరుకునేలా ప్రణాళిక ప్రకారం ఏర్పాట్లు చేశామని వివరించారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ లో కలెక్టరేట్ నుంచి డిఈఓ ప్రసాద్ బాబు పాల్గొన్నారు.

మహిళలు,బాల బాలికల ఆరోగ్య సంరక్షణ ధ్యేయం

- పోషణ మహ్ మాసో ఉత్సవాలు ప్రారంభం

- ఏక్ పెడ్ మా కె నామ్ కార్యక్రమంను ప్రారంభించిన జెసి అభిషేక్ కుమార్, ఆర్డీవో సువర్ణ

పోషణ్ మహ్ మాసోత్సవం కార్యక్రమంలో పాల్గొన్న జెసి ఆర్డిఓ, ఐసిడిఎస్ పిడి, ఏక్ ఫెడ్ మా కే నామ్ కార్యక్రమం ను ప్రారంభిస్తున్న జెసి అభిషేక్ కుమార్

కొత్తచెరువు సెప్టెంబర్ 17 ప్రభాతవార్త

మహిళలు బాలబాలికలు లలో పోషకాహార లోపాలను తగ్గించి పౌష్టికాహారం అందించి వారి ఆరోగ్య సంరక్షణ కోసం కృషి చేయాలని జెసి అభిషేక్ కుమార్ అన్నారుభారత ప్రభుత్వం ప్రతి ఏటా నిర్వహించే పోషణ మాహ్ మసోత్సవాలు సెప్టెంబర్ 17 బుధవారం జిల్లా మహిళాభివృద్ధి మరియు శిశు సంక్షేమ శాఖ ప్రాజెక్ట్ డైరెక్టర్ ప్రమీల వారి ఆధ్వర్యంలో జిల్లా కేంద్రం ఎనుములపల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఘనంగా ప్రారంభించారు ఈ కార్యక్రమానికి సంయుక్త కలెక్టర్ అభిషేక్ కుమార్ ఆర్డివో సువర్ణ ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు . జిల్లా సంయుక్త కలెక్టర్ అభిషేక్ ఏక్ పేడ్ మా కే నామ్ పేరిట మొక్క నాటి ఈ మాసోత్సవాలను ప్రారంభించారు. అదే విధంగా ఆర్డివో సువర్ణ గారి చేతుల మీదుగా స్థానిక గర్భిణీ స్త్రీలకు సీమంతాలు, చిన్నారులకు అన్న ప్రాసన కార్యక్రమాలు నిర్వహించారు. అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో ఆర్డివో సువర్ణ మాట్లాడుతూ మహిళలు , బాలబాలికల ఆరోగ్య సంరక్షణ ధ్యేయంగా పని చేస్తున్న ఎసిడిఎస్ సేవలను అభినందించారు. ఈ కార్యక్రమంలో ఐసిడిఎస్ పిడి ప్రమీల గారు మాట్లాడుతూ మహిళలకు పోషక పదార్థాలపై అవగాహనా కలిగి ఉండాలని, అవసరమైతే అంగన్వాడి కార్యకర్త నుండి సలహాలు తీసుకొని ఆరోగ్యకరమైన బిడ్డకు జన్మనివ్వాలని, తద్వారా అరోగ్యకరమైన సమాజాన్ని నిర్మించగలమని పేర్కొన్నారు. ఒక నెల పాటు ఈ కార్యక్రమాలు జిల్లా వ్యాప్తంగా అంగన్వాడీ కేంద్రాలలో, ప్రాజెక్టు కార్యాలయాల్లో, మండల స్థాయిలో నిర్వహించడం జరుగుతుందన్నారు .,పోషణ్ అభియాన్ కింద నిర్వహించబడే ఈ జాతీయ కార్యక్రమం, పోషకాహార లోపాన్ని తగ్గించడం మరియు సమాజంలో పోషకాహారం పై అవగాహనను పెంచడం ముఖ్య ధ్యేయంగా ఈ కార్యక్రమం నిర్వహించడం జరుగుతుంది. పౌష్టికాహార మాసో త్సవం కార్యక్రమాలు నెలరోజులపాటు 5 అంశాల ఊబకాయం, పోసన్ బి పాడాయి బీ,పైన జిల్లావ్యాప్తంగా అవగా, పర్యావరణం మరియు పోషకాహారం, నవజాత శిశువు మరియు పిల్లల ఆహారం ఇవ్వడం, పోషణలో పురుషుల భాగస్వామ్యం, ప్రత్యేక ఆకర్షణగా సెల్ఫీ పాయింట్ పోషణ్ మాహ్ మాసోత్సవాల ప్రారంభం సందర్భంగా మహిలభివృద్ధి మరియు శిశు సంక్షేమ శాఖ అధ్వర్యంలో పిల్లల పోషణ విషయంలో తండ్రి పాత్రను తెలియచేస్తూ ఏర్పాటు చేసిన సేల్ఫీ పాయింట్ చూపరులను విపరీతంగా ఆకట్టుకుంది. కార్యక్రమంలో ఈ సేల్ఫీ పాయింట్ ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. స్థానికులు మరియు సిబ్బంది వారి పిల్లలతో ఫోటోలు దిగేందుకు ఉత్సాహం చూపించారు. దీనితో పాటు ప్రధాన మంత్రి మాతృ వందన యోజన (పీఎంఎంవీవై) పథకం గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి ఫైరోజ బేగం, డిప్యూటీ డిఎంహెచ్వో డాక్టర్ నాగేంద్ర, సిడిపిఓ జయంతి పుట్టపర్తి ఐసిడిఎస్ సూపర్వైజర్ సుజాత అంగన్వాడీ కార్యకర్తలు వైద్య ఆరోగ్యశాఖ సిబ్బంది ఇతరులు పాల్గొన్నారు.

ప్రత్యేక ఆకర్షణగా సెల్ఫీ పాయింట్ లో అభిషేక్ కుమార్

అధికారుల దాడులతో హడలెత్తిన ఆర్ఎంపీలు..!

- ప్రథమ చికిత్స కేంద్రాలపై ఆకస్మిక దాడులు నిర్వహించిన డిఎంహెచ్ఓ

- ఒక క్లినిక్ సీజ్, మరో క్లినిక్‌కు నోటీసులు జారీ - పరారీలో పలువురు ఆర్ఎంపీ వైద్యులు

గుంతకల్లు, సెప్టెంబర్ 17 ప్రభాతవార్త

ఆర్ఎంపీ వైద్యుల ఆగడాలకు అడ్డు అదుపు లేకుండా పోతోంది. అడిగేవారే లేనట్టుగా ఇష్టానుసారంగా వ్యవహరిస్తూ రోగుల జీవితాలతో చెలగాటమాడుతున్నారు. చిన్నా, పెద్దా తేడా లేకుండా అందరికీ వైద్యం అందిస్తున్నారు. మందులు రాయడం మొదలు, ఇంజక్షన్లు, సెలైన్ బాటిళ్లను ఎక్కిస్తూ పెట్రేగిపోతున్నారు. దీంతో స్పందించిన జిల్లా వైద్యాధికారిని ఈబి దేవి బుధవారం పట్టణంలోని పలు ప్రథమ చికిత్స కేంద్రాలపై ఆకస్మిక దాడులు నిర్వహించారు. కొత్త బస్టాండ్ వద్ద శశి మెడికల్ షాపుకు ఎదురుగా వున్న ఓఎంఎం క్లినిక్‌ను సీజ్ చేసి, ధర్మవరం గేటు వద్ద నిర్వహిస్తున్న పుష్ప క్లినిక్‌కు నోటీసులు జారీ చేశారు. దీంతో విషయం తెలుసుకున్న పలువురు ఆర్ఎంపీ వైద్యులు క్లినిక్‌లను బంద్ చేసుకుని పరారయ్యారు. ఈ విషయంపై డిఎంహెచ్ఓ ఈబి దేవిని ప్రభాతవార్త వివరణ కోరగా వేరే కార్యక్రమంపై ఇక్కడికి రావడం వలన కొన్ని ప్రథమ చికిత్స కేంద్రాలపై మాత్రమే దాడులు చేయడం జరిగిందన్నారు. సమయం చూసుకుని మళ్లీ ఆకస్మిక దాడులు నిర్వహిస్తామని చెప్పారు. నిబంధనలకు విరుద్ధంగా కేంద్రాలను నిర్వహిస్తే కఠిన చర్యలు తప్పవని ఆమె హెచ్చరించారు. ఈ దాడుల్లో డిఈఎంఓ త్యాగరాజు, డిప్యూటీ హెచ్ఈఓ గంగాధర్ పాల్గొన్నారు.

ప్రథమ చికిత్స కేంద్రాన్ని సీజ్ చేస్తున్న అధికారులు

భైరసముద్రంలో స్వస్థ నారీ సశక్త్ పరివార్ కార్యక్రమం

ప్రారంభించిన మండల వైద్యాధికారి డాక్టర్ రాజేష్ కుమార్

కార్యక్రమంలో మాట్లాడుతున్న వైద్యాధికారి

బ్రహ్మసముద్రం సెప్టెంబర్ 17 ప్రభాతవార్త

మండల పరిధిలోని భైరసముద్రం గ్రామంలో రాజేష్ కుమార్ ఆధ్వర్యంలోస్వస్థ నారీ సశక్త్ పరివార్ కార్యక్రమం ను ప్రారంభించి ప్రజలకు వైద్య సేవలు అందించారు అసంక్రమిత వ్యాధుల కోసం మహిళలకు స్క్రీనింగ్ లో భాగంగా స్వస్థ నారీ సశక్త్ పరివార్ అభియాన్ కార్యక్రమం జరుగుతుంది. ఆరోగ్య కరమైన మహిళలు, అందమైన కుటుంబాలు కోసం ఆరోగ్య శిబిరాలు నిర్వహిస్తున్నాము ఈ కార్యక్రమంలో దీర్ఘకాలిక వ్యాధిగ్రస్తులు వృద్ధులు మహిళలు ఈ కార్యక్రమంలో ఉచితంగా వైద్య పరీక్షలు చేయించుకుని తగిన మందులు తీసుకొని ప్రజల ఆరోగ్యాన్ని కాపాడుకోవాలని అన్నారు . ఈ కార్యక్రమంలో భాగంగా జరిగే మెడికల్ క్యాంపులలో రక్తపోటు, మధుమేహం, నోటి క్యాన్సర్, రొమ్ము క్యాన్సర్, గర్భాశయ కాన్సర్, వయోవృద్ధుల ఆరోగ్య పరీక్షలు, కిశోరా బాలికలకు ఆరోగ్య పరీక్షలు, మానసిక వైద్య పరీక్షలు, తల్లి బిడ్డలకు సేవలు తదితర అంశాలపై వైద్య సేవలు అందుతాయని మండల వైద్యాధికారి రాజేష్ కుమార్ తెలిపారు ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు ఈ కార్యక్రమంలో డాక్టర్ అల్తాఫ్ సి హెచ్ ఓ రాణి ఎస్తర్ హెల్త్ అసిస్టెంట్ జానీ తెదేపా నాయకుడు లక్ష్మన్న వైద్య సిబ్బంది అంగన్వాడీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు

ముప్పల కుంటలో స్మార్ట్ రేషన్ కార్డులు పంపిణీ

మండల అధ్యక్షులు పాల బండ్ల శ్రీరాములు

బ్రహ్మసముద్రం సెప్టెంబర్ 17 ప్రభాతవార్త



స్మార్ట్ రేషన్ కార్డులు పంపిణీ చేస్తున్న దృశ్యం

కళ్యాణ్ దుర్గం శాసనసభ్యులు సురేంద్ర బాబు ఆదేశాల మేరకు బుధవారం బ్రహ్మసముద్రం మండల అధ్యక్షులు పాల బండ్ల శ్రీరాములు వుత్తర్తుల కుంటలో స్మార్ట్ రేషన్ కార్డుల పంపిణీ కార్యక్రమంలో పాల్గొని ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన రేషన్ కార్డు పై నూతన విధానం తీసుకొచ్చింది రేషన్ కార్డ్‌ని స్మార్ట్ కార్డ్ గా తయారుచేసి మనకు అందించింది బ్రహ్మసముద్రం మండలం ముప్పలకుంట గ్రామంలో స్మార్ట్ రేషన్ కార్డ్స్ పంపిణీ కార్యక్రమం నిర్వహించడం జరిగింది. మండలంలోని నాగిరెడ్డిపల్లి గ్రామంలో సర్పంచ్ సందీప్ కుమార్ ఆధ్వర్యంలో స్మార్ట్ రేషన్ కార్డుల పంపిణీ కార్యక్రమం నిర్వహించారు మండలంలోని సంతే కొండాపురం గ్రామంలో సింగల్ విండో అధ్యక్షుడు అంటే ఓబులేష్ ఆధ్వర్యంలో స్మార్ట్ రేషన్ కార్డులు పంపిణీ నిర్వహించారు.ఈ కార్యక్రమంలో కన్వీనర్ శ్రీరాములు, సింగల్ విండో అధ్యక్షులు అంకె ఓబులేసు, మాజీ ఎంపీపీ రామచంద్రప్ప, మాజీ సర్పంచ్ లు చిత్తప్ప, బొజ్జప్ప, సంతే కొండాపురం సర్పంచ్ మల్లి, క్లస్టర్ ఇంచార్జి వన్నూరుస్వామి, రెవెన్యూ ఇన్స్పెక్టర్ నాగిరెడ్డి, వీఆర్వో రామకృష్ణ, నాయకులు తిప్పేస్వామి, నల్లప్ప, గోవిందప్ప, జానీ, హనుమంత రాయుడు,ఎర్రిస్వామి, గ్రామ కమిటీ అధ్యక్షుడు చిత్తప్ప, డీలర్లు కవిత, నాగభూషణ, వెంకటప్ప, లచ్చన్న తదితరులు పాల్గొన్నారు.

పేద బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి ఆర్‌డిటిని కాపాడాలి

జడ్పిటిసి కి వినతి పత్రం ఇస్తున్న ప్రజలు

కనేకల్లు సెప్టెంబర్ 17 ప్రభాతవార్త

కనేకల్ మండల కేంద్రంలో సేవ్ ఆర్డిటి కార్యక్రమంలో బాగంగా వివిధ గ్రామాల నుండి అధిక సంఖ్యలో మహిళలు,గ్రూప్ లీడర్లు,నెట్ వర్క్ లీడర్లు,సిడిసి మెంబర్లు,సంఘం ఉపాధ్యాయులు, సేవ్ ఆర్డిటి ఎఫ్ సి ఆర్ ఏ ను కేంద్ర ప్రభుత్వం వెంటే రెన్యువల్ చేయాలని నినాదంతో ర్యాలీ చేపట్టారు.ఎంతో మంది పేద ప్రజలు,విద్య ఆరోగ్య,వైద్య పరంగా ఆర్డిటి నుండి లబ్ధి పొందుతున్నారని,అలాంటి సేవలు లేకుండా ఎఫ్‌సిఆర్ఏ నిలుపుదల చేయడం చాలా బాధాకరం అని నినాదాలు చేస్తూ అంబేద్కర్ కూడలి నుండి ఊరేగింపుగా మండల పరిషత్ కార్యాయంలో జడ్పీటీసీ మెంబర్ శ్రీమతి పద్మావతి కి వినతి పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో యెర్రగుంట గ్రామంనుండి పెద్దఎత్తున సిడిసి మెంబర్లు, మహిళలు, యువకులు పాల్గొన్నారు.

సంక్రమిత వ్యాధులతో ప్రజల పరమతంగా ఉండాలి .. సర్పంచ్ వన్నూరమ్మ

పోస్టర్లను విడుదల చేసిన ఆస్పత్రి సిబ్బంది..

కనేకల్లు సెప్టెంబర్ 17 ప్రభతవార్త

కనేకల్ మండల పరిధిలోని మేజర్ గ్రామ పంచాయతీ యెర్రగుంట లో స్వస్త్ నారి సశక్త్ పరివార్ అభియాన్ కార్య క్రమాన్ని ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ ఆదేశాల మేరకు యెర్రగుంట ప్రాథమిక ఆరోగ్య కేంద్రం లో ఆరోగ్య శిభిరం ఆసుపత్రి సిబ్బంది ఏర్పాటు చేసారు. ముఖ్య అతిథులుగా స్థానిక సర్పంచ్ వన్నూరమ్మ హాజరైనారు.ఈ కార్య క్రమాన్ని సర్పంచ్ వన్నురమ్మ చేతుల మీదుగా ప్రారంభించారు. ఈ శిభిరం లో అసంక్రమిత వ్యాధుల కోసం మహిళలకు స్క్రీనింగ్ టెస్ట్ లు చేసారు. రక్తపోటు మధుమేహం నోటి క్యాన్సర్ తల్లీబిడ్డల సేవలు కిషోర్ బాలికల ఆరోగ్య సేవలు. పుట్టిన బిడ్డ నుంచి 12 నెలల వరకు ఏ ఏ టీకాలు వేయించుకోవాలి. వయోవృద్ధులు ఆరోగ్య పరీక్షలు బీపీ,షుగర్ టెస్టు ఆసుపత్రి సిబ్బంది నిర్వహించారు. ఈ కార్యమంలో డాక్టర్ మల్లీశ్వరి. డాక్టర్ సౌందర్య ఎం పి హెచ్ ఈ ఓ తిరుపాల్ నాయక్ మురళీకృష్ణ నర్సులు ఆశా వర్కర్లు.అంగన్ వాడి టీచర్లు పాల్గొన్నారు.

పార్టీ బలోపేతానికి కృషి చేయండి

హిందూపురం టౌన్ సెప్టెంబర్ 17 ప్రభాతవార్త

నియోజకవర్గ వ్యాప్తంగా గ్రామస్థాయి నుంచి పార్టీ బలోపేతానికి ప్రతి ఒక్క నాయకుడు కార్యకర్త కృషి చేయాలని హిందూపురం నియోజకవర్గ సమన్వయకర్త దీపిక అన్నారు. బుధవారం హిందూపురం మండలం బాలంపల్లి, చలివెందుల గ్రామపంచాయతీలలో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ గ్రామపంచాయతీ కమిటీల ఎంపిక నిర్వహించారు. ఈ సందర్భంగా దీపిక మాట్లాడుతూ గ్రామస్థాయి నుంచి కమిటీలు ఏర్పాటు చేయడం వల్ల పార్టీ బలోపేతానికి మరింత కృషి చేయవచ్చని తెలిపారు రానున్న ఎన్నికల్లో వైయస్సార్ కాంగ్రెస్‌పార్టీ జెండాహిందూపురంలో ఎకరాలని పిలుపునిచ్చారు. వైయస్సార్ కాంగ్రెస్‌పార్టీ అధికారంలోకి వస్తేనే నియోజకవర్గ, రాష్ట్రవ్యాప్తంగా అభివృద్ధి జరుగుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

మహిళలకు ఆరోగ్య శిబిరం ఏర్పాటు

మహిళా శిబిరంను ప్రారంభించిన రాష్ట్ర ఆర్యవైశ్య కార్పొరేషన్ డైరెక్టర్

డి.హిరెహాళ్ సెప్టెంబరు 17 ప్రభాతవార్త

మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో స్వస్థనారి స్వస్థాపరివార్ అభియాన్ ఆరోగ్య కేంద్రంలో రాష్ట్ర ఆర్యవైశ్య కార్పొరేషన్ డైరెక్టర్ నాగల్లి రాజు, వైద్యాధికారిణి నాజనీన్ ప్రారంభించారు. బుధవారం డి.హిరెహాళ్ మండల కేంద్రంలో ఆరోగ్యకరమైన మహిళలకు బలమైన కుటుంబాల కోసం శిబిరాల్లో భాగంగా స్వస్థనారిస్వస్థపరివార్ ఆరోగ్య శిబిరం ఏర్పాటుచేశారు. ఈ వైద్య శిబిరాలను మహిళల ఆరోగ్యం కోసం కూటమి ప్రభుత్వం ప్రత్యేక చర్యలు చేపట్టడం జరిగిందని ఈ శిబిరాల ద్వారా ప్రత్యేక చికిత్సలు చేయడం జరుగుతుంది వైద్యాధికారి తెలిపారు. మహిళలకు శిబిరాలను అందుబాటులో ఏర్పాటుచేస్తామని మహిళలు ఈ శిబిరాలను సద్వినియోగం చేసుకోవాలని వారు సూచించారు. ఈ కార్యక్రమంలో ఐసిడిఎస్ సూపర్వైజర్ ఉమారాణి, ఎంఎల్ హెచ్ పిలు మల్లిక, భువనేశ్వరి, అమరావతి, సుకన్య, ఆరోగ్య కార్యకర్తలు శ్రావణి, రేఖ, విజయలక్ష్మి, ఆషా కార్యకర్తలు పాల్గొన్నారు.

బదిలీ అయిన వర్క్ ఎడ్యుకేషన్ టీచర్ కి ఘన సత్కారం.

కొత్తచెరువు సెప్టెంబర్ 17 ప్రభాతవార్త.

కొత్తచెరువు జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాలలో బాల చౌడేశ్వరి 2014 నుంచి వర్క్ ఎడ్యుకేషన్ టీచర్ గా పని చేస్తూ ఇటీవల బదిలీపై ధర్మవరం బిఎస్సార్ మున్సిపల్ స్కూలుకి బదిలీపై వెళ్లారు. ఈ సందర్భంగా బాలురు ఉన్నత పాఠశాల హెచ్ఎం గోపాల ఆధ్వర్యంలో బాల చౌడేశ్వరికి దుశాల్వాలు , పూల బొకేలు తో ఉపాధ్యాయ బృందం ఘనంగా సత్కరించారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఆమె 10 సంవత్సరాలపాటు వృత్తి పట్ల అంకిత భావంతో పనిచేస్తూ పాఠశాల ,విద్యార్థుల విద్యాభివృద్ధికి తోడ్పడింది ఈ కార్యక్రమంలో తోటి టీచర్లు ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు పాల్గొన్నారు

ఘనంగా స్వస్థ నారీ స్వశక్తి పరివార్ అభియాన్ కార్యక్రమం

మండల కన్వీనర్ నాగరాజును సన్మానించిన ఐసిడిఎస్ అధికారులు.

మడకశిర సెప్టంబర్ 17 ప్రభాతవార్త:

మడకశిర శాసనసభ్యులు ఎమ్మెల్యే ఎమ్మెస్ రాజు, మాజీ శాసనమండలి సభ్యులు గుండుమల తిప్పేస్వామిల ఆదేశాల మేరకు మండల పరిధిలోని కల్లుమర్రి లో జరుగుతున్న స్వస్థ్ నారీ స్వశక్తి పరివార్ అభియాన్ కార్యక్రమంలో మండల కన్వీనర్ నాగరాజు ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో చిన్న పిల్లలకు అన్నప్రాసన అలాగే ఐసిడిఎస్ తరపున స్త్రీలకు శ్రీమంతం చేయడం జరిగింది. ఈ కార్యక్రమానికి ఆరోగ్య సిబ్బంది డాక్టర్ వినోద్, లిఖిత అంగన్ వాడి సిబ్బంది గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

ఆర్డీటీ ఎఫ్సిఆర్ఎను పునరుద్ధరించండి సర్పంచ్ జగదాంబ క్రిష్టప్ప

సమావేశంలో పాల్గొన్న ప్రజలు

గుడిబండ సెప్టెంబర్ 17 ప్రభాతవార్త

మండల పరిధిలోని ముత్తుకూరు గ్రామ సర్పంచ్ జగదాంబ క్రిష్టప్ప ఆధ్వర్యంలో ఆర్డీటి సంస్థ కు ఎఫ్సిఆర్ఎ ను పునరుద్ధరించాలని గ్రామ పంచాయితీ ప్రజలు రాష్ట్ర, కేంద్ర ప్రభుత్వాలను కోరుతూ గ్రామ పంచాయతీ తరుపున సమావేశం నిర్వహించి తీర్మానంచేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఉమ్మడి అనంతపురం జిల్లా వాసులకు ఆర్డిటీ సంస్థ చేస్తున్న సేవలను దృష్టిలో ఉంచుకుని ప్రజాప్రతినిధులు, అధికారులు ఆర్డీటి సంస్థకు ఎఫ్సిఆర్ఎ ను పునరుద్ధరించడానికి చొరవ తీసుకోవాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో క్రిష్టప్ప, ముత్తుకూరు గ్రామ పంచాయతీ ప్రజలు పాల్గొన్నారు.

"స్వస్త్ నారీ సశక్తి పరివార్ అభియాన్" మహిళల ఆరోగ్యం పట్ల కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రత్యేక చొరవ : డాక్టర్ హరి

తాడిమర్రి సెప్టెంబర్ 17 (ప్రభాతవార్త)

సమావేశంలో మాట్లాడుతున్న డాక్టర్ హరిత

మహిళల ఆరోగ్య పరిరక్షణ కోసం కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ప్రత్యేక దృష్టి సారించి ముందుకెళ్తున్నాయని ప్రాథమిక ఆరోగ్య కేంద్రం డాక్టర్లు హరిత, గోవర్ధన్ నాయుడు, ఐసిడిఎస్ సూపర్వైజర్ లలితమ్మ తదితరులు పేర్కొన్నారు. బుధవారం నేషనల్ హెల్త్ మిషన్ లో భాగంగా మహిళల ఆరోగ్యం కోసం కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన "స్వస్త్ నారీ సశక్తి పరివార్ అభియాన్" కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు. ప్రధాని నరేంద్ర మోడీ జన్మదినోత్సవం సందర్భంగా ఈ కార్యక్రమం పై స్థానిక ప్రభుత్వ ఆసుపత్రిలో ప్రత్యేక సమావేశం ఏర్పాటు చేసి ప్రజలకు తగిన సూచనలు సలహాలు ఇచ్చారు. మహిళల ఆరోగ్యం పట్ల ప్రత్యేక చొరవ తీసుకొనే విధంగా సెప్టెంబర్ 17 నుంచి అక్టోబర్ 2 వ తేదీ వరకు ఈ కార్యక్రమాన్ని నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. ఆరోగ్య పరిరక్షణ కోసం ఉప్పు, ఆయిల్, చక్కెర తదితర పదార్థాలను పరిమితంగా తీసుకోవాలని సూచించారు. గర్భవతులు, బాలింతలు ఆరోగ్యాన్ని కాపాడుకునేందుకు ఆకుకూరలు, కూరగాయలు, ఎక్కువగా ఉపయోగించుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ బండారు బాలమ్మ, బిజెపి మండల కన్వీనర్ దేవర రామ్మోహన్, నియోజకవర్గ కన్వీనర్ గంగుల కుంట గోపాల్ రెడ్డి, ఆరువేటి గంగాధర్, బిల్లే చంద్రమోహన్, తో పాటు ప్రభుత్వం ఆరోగ్య సిబ్బంది, మరియు అంగన్వాడి కార్యకర్తలు పాల్గొన్నారు.

స్త్రీ ఆరోగ్యంతోనే కుటుంబ సంక్షేమం

పాల్గొన్న డాక్టర్ తదితరులు

హిందూపురం సెప్టెంబర్ 17 ప్రభాతవార్త

స్థానిక పట్టణంలో ఉన్న ఇందిరానగర్ పట్టణ ఆరోగ్య కేంద్రం నందు స్వస్థ్ నారి స్వశక్త్ పరివార్ అభియాన్ కార్యక్రమం ప్రారంభోత్సవం బుదవారం ఘనంగా జరిగింది. ఇందులో భాగంగా ఏ యన్ సి, పి ఎన్ సి మరియు స్త్రీలకు ఈ కార్యక్రమ ముఖ్య ఉద్దేశ్యం గురించి వివరించారు. స్త్రీ సంపూర్ణ ఆరోగ్యంగా ఉంటే కుటుంబం మొత్తం ఆరోగ్యంగా ఉంటుందనే నినాదంతో ఈ సెంటర్ పరిధిలోని ప్రతి మహిళ కూడా వచ్చి ఆరోగ్యంపై అవగాహన తెచ్చుకొన్నారు. ఇక్కడ జరిగే పరీక్షలను పొందాలని దాని ద్వారా సంపూర్ణ ఆరోగ్యం పొందడానికి అవకాశం ఉంటుందని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ కిరణ్మయి రెడ్డి, శిశు సంక్షేమ మరియు మహిళా అభివృద్ధి శాఖ సిడిపిఓ వరలక్ష్మి మరియు శేఖర్, సూపర్వైజర్ అనిత,హెల్త్ అసిస్టెంట్ సాయి ప్రసాద్ మరియుఏ యన్ యంలు, ఆశా వర్కర్లు,అంగన్వాడీ కార్యకర్తలు శైలజతో పాటు ఇతర కార్యకర్తలు, సిబ్బంది తది తరులు పాల్గొన్నారు.

బాధ్యతల ముల్ల కిరీటమే పదోన్నతి పదవి

- ప్రమోషన్‌పై బదిలీ అయిన గోరంట్ల ఎంపిడిఒ నరేంద్రకుమార్

- ఘనంగా వీడ్కోలు సమావేశం...హాజరైన ఎంపిపి ప్రమీలమూర్తి, సిఐ శేఖర్, తహశీల్దార్ మారుతి, కన్వీనర్ బాలకృష్ణచౌదరి

గోరంట్ల, సెప్టెంబర్ 17 ప్రభాతవార్త

వీడ్కోలు సమావేశంలో మాట్లాడుతున్న ఎంపిడిఒ

ప్రతి ఉద్యోగికి ప్రమోషన్ అనేది పెరిగిన బాధ్యతలకు ఒక అటెన్షన్ లాంటిదని పదోన్నతిపై బదిలీపై వెళుతున్న గోరంట్ల ఎంపిడిఒ నరేంద్ర కుమార్‌ను ఉద్దేశించి గోరంట్ల మండల తహశీల్దార్ మారుతిప్రసాద్, సిఐ బోయ శేఖర్‌లు అభిప్రాయపడ్డారు. గోరంట్ల మండలం ఎంపిడిఒగా విధులు నిర్వహిస్తున్న నరేంద్రకుమార్ ఇటీవల ప్రమోషన్‌పై నంద్యాల జిల్లా డోన్ డిఎల్‌డిఒగా బదిలీపై వెళుతున్న నేపథ్యంలో పట్టణంలోని ఎంపిడిఒ కార్యాలయంలో బుధవారం వీడ్కోలు సమావేశం నిర్వహించారు. గోరంట్ల పట్టణంలోని మండల పరిషత్ కార్యాలయ సమావేశ భవనంలో ఎంపిడిఒ నరేంద్రకుమార్‌కు వీడ్కోలు సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఈ కార్యక్రమానికి మండల ఎంపిపి ప్రమీలమూర్తి, తహశీల్దార్ మారుతీప్రసాద్, సిఐ బోయ శేఖర్, టిడిపి మండల కన్వీనర్ బాలకృష్ణచౌదరి, బిజెపి మండల కన్వీనర్ లక్ష్మినారాయణ, జనసేన మండల కన్వీనర్ సంతోష్‌కుమార్, హస్తకళల స్టేట్ డైరెక్టర్ సోమశేఖర్, మార్కెట్ యార్డ్ వైస్ చైర్మన్ తిరుపాల్, సింగిల్ విండో అధ్యక్షులు బెల్లాలచెరువు చంద్ర, గోపాల్‌రెడ్డి, నిమ్మల శ్రీధర్, నిడిమామిడప్ప, మాజీ ఎంపిపి నిమ్మల విద్యాధరణి, కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్‌చార్జ్ పాలసముద్రం నరసింహులు, రాగిమేకలపల్లి గంగాధర్‌రెడ్డి, ఎంఈఓ గోపాల్, ఐసిడిఎస్ సూపర్‌వైజర్ నాగరాణి, సర్పంచులు నరసింహమూర్తి, బూదిలి అంజి, అనిల్‌కుమార్‌యాదవ్, కురుబ మహేంద్ర, కురుబ మల్లికార్జున, సుబహాన్, మేరెడ్డిపల్లి నరసింహులు, కొర్రు ఆంజనేయులు తదితరుల సమక్షంలో వీడ్కోలు సమావేశం ఘనంగా నిర్వహించారు. అనంతరం సమావేశానికి హాజరైన అధికారులు కూటమి నేతలు బదిలీపై వెళుతున్న ఎంపిడిఒ నరేంద్రకుమార్‌ను శాలువాలు, పూలమాలలతో ఘనంగా సత్కరించి అభినందించారు.

బదిలీ అధికారిని సన్మానిస్తున్న కన్వీనర్, సిఐ

కళ్యాణదుర్గంలో స్వచ్ఛత హి కార్యక్రమం

కళ్యాణదుర్గం టౌన్, సెప్టెంబర్ 17, ప్రభాతవార్త

కళాశాలలో మొక్కలు నాటుతున్న దృశ్యం

కళ్యాణదుర్గం పట్టణంలోని ఎస్ వి జి ఎం ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఎన్ఎస్ఎస్ , కెవికె ఆధ్వర్యంలో స్వచ్ఛత హి సేవా కార్యక్రమం బుధవారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా కృషి విజ్ఞాన కేంద్ర ప్రధాన శాస్త్రవేత్త చంద్రయుడు హాజరయ్యారు. ఆయన మాట్లాడుతూ మనమందరం స్వచ్ఛందంగా ఇల్లు చుట్టూ ఉన్న పరిసర ప్రాంతాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని పిలుపునిచ్చారు. వైస్ ప్రిన్సిపల్ శేషయ్య మాట్లాడుతూ విద్యార్థులు చదువుతోపాటు పరిసర ప్రాంతాలను పరిశుభ్రంగా ఉంచుకునేలా ప్రతి ఒక్కరికి అవగాహన కల్పించాలని సూచించారు. మహాత్మా గాంధీ పుట్టిన రోజును పురస్కరించుకొని దేశంలో ప్రతి సంవత్సరం సెప్టెంబర్ 15 నుండి అక్టోబర్ 2 వరకు దేశ పరిశుభ్రతపై ప్రచారం చేస్తూ ప్రజలకు అవగాహన కల్పించడం ఈ కార్యక్రమం యొక్క ముఖ్య ఉద్దేశం అన్నారు. ఈ కార్యక్రమంలో ఎన్ఎస్ఎస్ కోఆర్డినేటర్ శ్రీధర్, జంతు శాస్త్ర విభాగపు ఇన్ ఛార్జ్ చాముండేశ్వరి, కేవీకే శాస్త్రవేత్తలు బాలాజీ, హరిని, శిరీష, అధ్యాపకులు చక్రవర్తి ,విద్యార్థిని, విద్యార్థులు పాల్గొన్నారు

సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండండి

బుక్కపట్నం, సెప్టెంబర్ 17, ప్రభాతవార్త

సర్వసభ్య సమావేశంలో మాట్లాడుతున్న ఎంపీడీవో శ్రీనివాసులు

సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలని బుక్కపట్నం మండల ఎంపీడీవో శ్రీనివాసులు సంబంధిత అధికారులకు సూచించారు. బుధవారం ఎంపీడీవో కార్యాలయంలో సర్వసభ్య సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపీడీవో మాట్లాడుతూ, ప్రస్తుతం సీజనల్ వ్యాధులు ప్రబలే అవకాశం ఉన్నందున వ్యాధుల నివారణకు వైద్య బృందంతో కలిసి తగు జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. అనంతరం వ్యవసాయ అధికారి నటరాజ్ మాట్లాడుతూ, రైతులకు కావాల్సిన ఎరువులు పుష్కలంగా ఉన్నాయని, మండలంలోని మూడు సహకార సంఘాల కార్యాలయాలతో పాటు రైతు సేవా కేంద్రాల్లో అందుబాటులో ఉంచినట్లు తెలియజేశారు. అనంతరం కృష్ణాపురం కార్యదర్శి జీవుల నాయక్ ఇటీవల రోడ్డు ప్రమాదాలు గురై కోమాలకు వెళ్లడంతో ఆయన వైద్య ఖర్చుల నిమిత్తం సభ్యులు చందాలు పోగుచేసి రెండున్నర లక్షల రూపాయలను ఆయనకు అందజేయనున్నట్లు ఎంపీపీ శ్రీధర్ రెడ్డి, ఎంపీడీవో శ్రీనివాసులు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీలు, సర్పంచులు, అన్ని శాఖల అధికారులు, ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.

మెడికల్ కళాశాలలను ప్రైవేట్ పరం చేస్తే చరిత్ర హీనుడుగా చంద్రబాబు నిలవడం ఖాయం

మొదటిపేజీ తరువాయి... ఉపయోగమని ఆయన ప్రశ్నించారు. గతంలో ప్రైవేట్ మెడికల్ కళాశాలలను అడ్డుకుంటూ ఏ స్థాయిలో ఉద్యమాలు చేశారో, అదే స్థాయిలో నేడు పిపిపి విధానాన్ని అడ్డుకునేలా యువత భాగస్వామ్యం కావాలని ఆయన పిలుపునిచ్చారు. అందులో భాగంగానే ఈ నెల 19న నిర్వహించనున్న ఛలో మెడికల్ కళాశాలల ఉద్యమానికి విద్యార్థులు, యువత మద్దతుగా పెద్ద ఎత్తున హాజరై భాగస్వామ్యం కావాలని ఆయన పిలుపునిచ్చారు. సమావేశంలో జిల్లా అధికార ప్రతినిధి వీరాంజినేయులు మాట్లాడుతూ.. బిజెపి ప్రభుత్వం ఇతర రాష్ట్రాల్లో పిపిపి విధానంలో మెడికల్ కళాశాలల నిర్మాణాలను అడ్డుకుంటుంటే రాష్ట్రంలో మాత్రం వైద్య శాఖ మంత్రిగా ఉన్న బిజెపికి చెందిన సత్యకుమార్ యాదవ్ దీనిని సమర్థిస్తుండటం ఎంత వరకు సమంజసమని ప్రశ్నించారు. ఇతర రాష్ట్రాల్లో ఒకలా, ఏపికి ఒకలా బిజెపి నిర్ణయాలు ఉంటాయా అని ఆయన ప్రశ్నించారు. సమావేశంలో పలువురు వైసిపి నేతలు పాల్గొన్నారు.

మహిళల సంపూర్ణ ఆరోగ్యమే కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల లక్ష్యం

-ప్రారంభమైన 'స్వస్త్ నారి సశక్త్ పరివార్ అభియాన్' ప్రత్యేక వైద్య శిబిరం

కార్యక్రమంలో మాట్లాడుతున్న ప్రభుత్వాసుపత్రి వైద్యాధికారి డాక్టర్ ఎన్.వి.ఎస్.చౌదరి

ఉరవకొండ, సెప్టెంబర్ 17 ప్రభాతవార్త

మహిళల సంపూర్ణ ఆరోగ్యమే లక్ష్యంగా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రణాళికతో ముందుకెళుతున్నాయని వక్తలు పేర్కొన్నారు. 50 పడకల ఉరవకొండ ప్రభుత్వ కమ్యూనిటీ ఆసుపత్రిలో బుధవారం 'స్వస్త్ నారి సశక్త్ పరివార్ అభియాన్' (ఆరోగ్యవంతమైన మహిళ-శక్తివంతమైన కుటుంబం) మహిళల కోసం ప్రత్యేక వైద్య శిబిరం ప్రారంభోత్సవ కార్యక్రమం ఆసుపత్రి వైద్యాధికారి డాక్టర్ ఎన్.వి.ఎస్.చౌదరి అధ్యక్షతన జరుగగా టీడీపీ నాయకులు యేళ్ళ తిమ్మప్ప, నూతేటి వెంకటేశ్వర్లు, మోపిడి గోవిందు, ప్యారం కేశవానంద, బీజేపీ నాయకులు మాదినేని లక్ష్మినారాయణ, జనసేన నాయకులు చంద్రశేఖర్ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా డాక్టర్ ఎన్.వి.ఎస్.చౌదరి మాట్లాడుతూ రెండు వారాలపాటు కొనసాగే ప్రత్యేక వైద్య శిబిరంలో మహిళలకు గుండె జబ్బులు, మధుమేహం, నోటి, రొమ్ము, గర్భాశయకు క్యాన్సర్లకు పరీక్షలు, వైద్య చికిత్స, రిఫరల్ సేవలు అందించడం జరుగుతుందన్నారు. మహిళలు, కిశోర బాలికల్లో రక్తహీనతను గుర్తించి తగిన చికిత్సలు అందించడం జరుగుతుందన్నారు. గర్భవతులను పరీక్షించి సరైన పోషకాహారం ఆవశ్యకత, గర్భకాలంలో తీసుకోవాల్సిన జాగ్రత్తలను అవగాహన కల్పిస్తారన్నారు. ఆరోగ్యంపై అవగాహన పెంచడం, సమయానుకూల వైద్య సేవలు అందించడం, పోషక ఆహారాన్ని ప్రోత్సహించడం, కుటుంబాలను స్వశక్తి చేసి తమ జీవనోపాధికి శక్తివంతంగా పనిచేసే వారి జీవన ప్రమాణాలను మెరుగుపర్చుకోవడానికి దోహద పడటం జరుగుతుందన్నారు. నాయకులు మాట్లాడుతూ వైద్య శిబిరాన్ని మహిళలు సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో వైద్యులు డాక్టర్ జి.గంగాధర్, డాక్టర్ టి.కనకదుర్గ, వార్డు సభ్యులు పి.నిరంజన్‌గౌడ్, చేజాల ప్రభాకర్, ఎం.రామాంజినేయులు, నాయకులు ఖలంధర్, గోపాల్, తాజుద్దీన్, పల్లా హరి తదితరులు పాల్గొన్నారు.

ఆశ్రమంలో మరణించిన అనాథకు ఆంత్యక్రియలు

-సహకారం అందించిన మేజర్ పంచాయతీ

అంత్యక్రియలు నిర్వహిస్తున్న వివిధ ట్రస్టుల ప్రతినిధులు

ఉరవకొండ, సెప్టెంబర్ 17 ప్రభాతవార్త

ఉరవకొండ పట్టణంలోని విఠల్ రుక్మిణీ విజయ వృద్ధ అనాథాశ్రమంలో ఉంటూ బుధవారం మరణించిన గుర్తు తెలియని దివ్యాంగ వ్యక్తికి వివిధ ట్రస్టులు, సామ

ఆరోగ్యకరమైన ఆహారపు అలవాట్లు పాటించాలి

ఐసిడిఎస్ సూపర్వైజర్ సునాలిని

ప్రతిజ్ఞ చేస్తున్న అంగన్వాడీ కార్యకర్తలు

నార్పల సెప్టెంబర్ 17, ప్రభాతవార్త

మండల కేంద్రంలోని కేసేపల్లి గ్రామంలో సిడిపిఓ భారతి ఆదేశాల మేరకు అంగన్వాడి సూపర్వైజర్ సునాలిని ఆధ్వర్యంలో పౌష్టికాహార మాసోత్సవాలు మొదటిరోజు బుధవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా సూపర్వైజర్ సునాలిని మాట్లాడుతూ.. గర్భవతులకు బాలింతలకు పౌష్టికాహారంపై అవగాహన కల్పించమన్నారు. ఆరోగ్యకరమైన ఆహార పలవాట్లు పిల్లలకు అలవాటు చేయాలన్నారు. శిశువు మరియు చిన్నపిల్లలకు మొదటి ఆరునెలలు కేవలం తల్లిపాలు ఇవ్వడం మరియు పుట్టిన గంటలోపు ముర్రుపాలు పట్టించలన్నారు. ఆరు నెలలు నిండిన తర్వాత అనుబంధ పోషకాహారం పిల్లలకు తల్లిదండ్రులు అలవాటు చేయాలన్నారు. అలాగే అంగ న్వాడి కేంద్రంలో పంపిణీ చేసే బాలామృతం, గుడ్లు, పాలు, కూడా పిల్లలకు అదనపు పోషకాహార అందించడం వలన బిడ్డ శరీరక ఎదుగుదలకు ఉపయోగపడుతుందన్నారు. పిల్లలను శుభ్రంగా ఉంచడం మరియు బిడ్డ పరిసరాలు, బట్టలు పొడిగా,శుభ్రంగా ఉండేలాచూసుకోవాలన్నారు. అంటు వ్యాధులు రాకుండా జాగ్రత్త పడాలన్నారు.తల్లి కూడా వ్యక్తిగత పరిశుభ్రతతో పాటు కొన్ని కీలకమైన సమయాల్లో సబ్బుతో చేతులు శుభ్ర పరచుకోవడం వంటి పద్ధతులు పాటించాలన్నారు. ముఖ్యంగా 1000 రోజుల ప్రణాళిక గురించి ప్రతి తల్లి తెలుసుకొని అవగాహన కలిగి ఉండాలని తెలియ చేశారు. అనంతరం కేసేపల్లి 2 మరియు 3 అంగన్వాడి కేంద్రం ఆవరణలో ప్రతిజ్ఞ చేశారు. ఈకార్యక్రమంలో అంగన్వాడీ కార్యకర్తలు రామాంజినమ్మ, రాధమ్మ, నాగలక్ష్మి గర్భవతులు, బాలింతలు మరియు పిల్లల తల్లులు పాల్గొన్నారు.

ఘనంగా నరేంద్ర మోడీ జన్మదిన వేడుకలు

కేక్ కట్ చేస్తున్న కూటమీ పార్టీ నాయకులు

నల్లమాడ సెప్టెంబర్ 17 ప్రభాతవార్త,

ప్రధానమంత్రి నరేంద్ర మోడీ 75వ జన్మదిన వేడుకలను బుధవారం కూటమీ పార్టీ నాయకుల ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. స్థానిక రామాలయం ఆవరణలో కేక్ కట్ చేసి కార్యకర్తలకు, ప్రజలకు స్వీట్లు పంచిపెట్టారు. ఈ సందర్భంగా పలువురు నాయకులు మాట్లాడుతూ ప్రధానమంత్రిగా నరేంద్ర మోడీ దేశ ప్రజలకు అందిస్తున్న సేవలను కొనియాడారు. పేదల సంక్షేమం కోసం మోడీ ఎన్నో సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ముట్టి నాగభూషణం నాయుడు బుట్టి నాగభూషణం నాయుడు, హనుమంత్ రెడ్డి, గోవింద్ రెడ్డి, రవీంద్రనాథ్ గుప్తా, అంజినప్ప తదితరులు పాల్గొన్నారు.

మహిళల సంపూర్ణ ఆరోగ్యం కోసంప్రత్యేక వైద్య శిబిరాలు..

స్వస్థ్ నారి సశక్త్ పరివార్ అభియాన్‌లో గర్భవతులను పరీక్షిస్తున్న వైద్యులు

గార్లదిన్నె సెప్టెంబర్ 17 ప్రభాత వార్త :

కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు సంయుక్తంగా కుటుంబ సంక్షేమ శాఖ ద్వారా స్వస్థ్ నారి సశక్త్ పరివార్ అభియాన్ (ఆరోగ్యవంతమైన మహిళ శక్తివంతమైన కుటుంబం) అను సమగ్ర ఆరోగ్య ప్రచార మరియు సేవా కార్యక్రమాన్ని బుధవారం గార్లదిన్నె మండల కేంద్రంలోని స్థానిక పిహెచ్సి నందు మండల వైద్యాధికారులు ఘనంగా ప్రారంభించారు..ఈ సందర్భంగా వైద్యాధికారులు మాట్లాడుతూ మొదటి రోజు 105మంది రోగులు వైద్యసేవలు పొందారని పేర్కొన్నారు.. మహిళలలో గుండె జబ్బులు, మధుమేహం, నోటి క్యాన్సర్, రొమ్ము క్యాన్సర్ మరియు, గర్భాశయ క్యాన్సర్లను, పరీక్షల ద్వారా తగిన వైద్య చికిత్సలను, మరియు రిఫరల్ సేవలు చేశామని తెలిపారు..మహిళలు మరియు కిశోర బాలికలలో రక్తహీనతను గుర్తించి తగిన చికిత్సలు చేయడం,గర్భవతులను పరీక్షించి సరైనపోషక ఆహారంఆవశ్యకత గురించి,గర్భకాలంలో తీసుకోవలసిన జాగ్రత్తలు గురించి కౌన్సిలింగ్ నిర్వహించడం,కిశోర బాలికలలో హిమోగ్లోబిన్ పరీక్షలు చేయడం,రక్తహీనత గల వారికి చికిత్స లు చేశామని పేర్కొన్నారు.. పిల్లల్లో సికిల్‌సెల్,అనిమియా వ్యాధులనుగుర్తించి అవసరమైన వారికి చికిత్సలు అందించడం జరుగుతుందన్నారు. పిల్లలకు మరియు గర్భిణీ స్త్రీలకు వ్యాధి నిరోధక టీకాలు అందించడం, యుక్త వయసు బాలికలకు, మరియు మహిళలకు బహిష్టు పరిశుభ్రత గురించి అవగాహన కల్పించారు..నూనె మరియు చక్కెర పదార్థాలు ఎక్కువ మోతాదులో వినియోగించడం వల్ల కలిగే ఆరోగ్య సమస్యలను ప్రజలకు వివరించారు. ఈ కార్యక్రమంలో వైద్య, పాఠశాల, అంగన్వాడీ సిబ్బంది పాల్గొన్నారు.

బాల్యవివాహాలను నిర్మూలిద్దాం బాలల రక్షణ చట్టాలపై అవగాహన కల్పిద్దాం

అనంతపురం కల్చరల్, సెప్టెంబర్ 17 ప్రభాతవార్త

బాల్య వివాహాల నిర్మూలనపై అవగాహన కల్పిస్తున్న దృశ్యం

రాష్ట్ర ప్రభుత్వం ఉత్తర్వులను అనుసరించి జిల్లా మహిళా శిశు సంక్షేమ శాఖ ప్రాజెక్ట్ డైరెక్టర్ ప్రమీల ఆదేశాల మేరకు జిల్లా బాలల సంరక్షణ విభాగం సిబ్బంది నాగలక్ష్మి ప్రొటెక్షన్ ఆఫీసర్ తలుపుల కస్తూర్బా గాంధీ పాఠశాల ఇన్‌చార్జ్ ప్రిన్సిపల్ కల్పన ఆధ్వర్యంలో స్థానిక మహిళా పోలీస్ గౌతమితో కలిసి పిల్లలకు గ్రూపులుగా విభజించి గ్రూపులలో బాల్య వివాహ చట్టం, లైంగిక వేధింపుల నుండి రక్షణ కల్పించు చట్టంపై గ్రూప్ డిస్కషన్స్ చేయించారు. విద్యార్థినీల్లో అవగాహన కల్పించడం ద్వారానే సమస్యలను గుర్తింప చేయడం, పిల్లల రక్షణ కోసం ఏర్పాటు చేయబడిన రక్షణ వ్యవస్థల గురించి ముఖ్యంగా అవగాహన, బాల్య వివాహ చట్టం, లైంగిక వేధింపుల నుండి రక్షణకల్పించు చట్టం, ఆడపిల్ల విద్య యొక్క ప్రాముఖ్యతపై తలుపుల కేజీబీవీలో అవగాహన కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. బాల్యవివాహాల వలన కలిగే అనర్థాలు ముఖ్యంగా ఆర్థిక సమస్యలు అమ్మాయిలకు ఎదురయ్యే అనారోగ్య సమస్యలు, సామాజికపరంగా ఎదురయ్యే సమస్యలు గురించి అమలు అవుతున్న చట్టాల గురించి రక్షణ వ్యవస్థల గురించి అవగాహన కల్పించారు. కస్తూరిబా పాఠశాలలో విద్యార్థులకు సఖి గ్రూపులు ఏర్పాటు, ముఖ్య ఉద్దేశాలను తెలియపరిచారు. విద్యార్థినిలచేత బాల్య వివాహ నిర్మూలనపై ప్రతిజ్ఞను చేయించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల విద్యార్థినిలు డిసిపియు సిబ్బంది నాగలక్ష్మి, ప్రసన్నలక్ష్మి, పాఠశాల సిబ్బంది, స్థానిక అంగన్వాడీ కార్యకర్తలు పాల్గొన్నారు.

సాగు చేసిన ప్రతి రైతు తప్పనిసరిగా ఈపంట నమోదు చేసుకోవాలి.

జిల్లా వ్యవసాయ అధికారిని ఉమా మహేశ్వరమ్మ..

పొలం పిలుస్తోంది కార్యక్రమంలో జిల్లా వ్యవసాయ అధికారిని ఉమా మహేశ్వరమ్మ దృశ్యం..

గార్లదిన్నె సెప్టెంబర్ 17ప్రభాతవార్త

సాగు చేసిన ప్రతి రైతు తప్పనిసరిగా ఈ పంట నమోదు చేసుకోవాలని జిల్లా వ్యవసాయ అధికారిని ఉమా మహేశ్వరమ్మ సూచించారు..బుధవారం గార్లదిన్నె గ్రామంలో పొలం పిలుస్తోంది కార్యక్రమంలో పాల్గొన్నారు.. ఈ సందర్భంగా ఉమా మహేశ్వరమ్మ మాట్లాడుతూ వ్యవసాయ శాఖలో అమలు అవుతున్న పథకాల గురించి రైతులకు తెలియజేశారు. సాగు చేసిన ప్రతి రైతు తప్పనిసరిగా ఈ పంట నమోదు చేసుకోవాలని సూచించారు. ఈ పంట నమోదు ఆఖరి తేదీ 30వ తేదీ అని రైతులు గమనించి త్వరగా రైతు సేవా కేంద్రం సిబ్బంది తో పంట నమోదు చేయించుకోవాలని తెలిపారు..అదేవిధంగా యూరియా పంటలకు తగిన మోతాదులో వాడాలని, నానో యూరియా వాడటం పంటలకు మంచిదని తెలిపారు.ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి సోమశేఖర్,ఏఈఓ హరి, విహెచ్ఏ నాగలత మరియు రైతులు పాల్గొన్నారు.

భవన నిర్మాణ సంక్షేమ బోర్డును పునరుద్ధరించి నిధులు కేటాయించాలి

ఎమ్మెల్యేల కార్యాలయాల్లో వినతిపత్రాలు అందచేత

అనంతపురము కలెక్టరేట్ సెప్టెంబర్ 17 ప్రభాతవార్త

ఎన్నికల ముందు ఇచ్చిన హామీ మేరకు కూటమి ప్రభుత్వం రాష్ట్రంలో భవన నిర్మాణ సంక్షేమ బోర్డును పునరుద్ధరించి...తగిన నిధులను కేటాయించి పెండిరగ్‌లో ఉన్న 50 వేల క్లెయిమ్‌లను వెంటనే పరిష్కరించాలని ఏపీ భవన నిర్మాణ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి వి.రామకృష్ణ డిమాండ్ చేశారు. రాష్ట్ర సమితి పిలుపులో భాగంగా బుధవారం నగరంలోని అర్బన్, శింగనమల శాసనసభ్యుల కార్యాలయాలకు వెళ్లి సంఘం నాయకులు వినతిపత్రం అందచేశారు. ఈ సందర్భంగా వి.రామకృష్ణ మాట్లాడుతూ గత వైసీపీ ప్రభుత్వం భవన నిర్మాణ సంక్షేమ బోర్డును నిర్వీర్యం చేస్తూ జివో నెం. 1214ను జారీ చేయడం వల్ల కార్మికుల క్లెయిమ్‌లు పెండింగ్ లో ఉండిపోయాయన్నారు. తరువాత 2024 ఎన్నికల ముందు ఎన్నికల ప్రచారంలో కూటమి నేతలు మా ప్రభుత్వం అధికారంలోకి వస్తేనే భవన సంక్షేమ బోర్డును పునరుద్ధరించి.. కార్మికులకు న్యాయం చేస్తామని హామీ ఇచ్చి అధికారంలోకి వచ్చి 16 నెలలు కావాస్తున్నా పునరుద్దించలే దన్నారు.ముఖ్యమంత్రి చంద్రబాబు, డిప్యూటి ముఖ్యమంత్రికి వేల సంఖ్యలో కార్మికుల ద్వారా పోస్టుకార్డులు పంపినట్లు తెలిపారు. సంక్షేమ బోర్డు బోర్డులో కొత్త సభ్యుల నమోదు సరళతరం చేసి..గుర్తింపు కార్డులు జారీ చేయాలని..పాత కార్డులకు రెన్యువల్ చేయాలన్నారు. గత ప్రభుత్వం బోర్డు నుంచి దారి మళ్లించిన నిధులను బోర్డులో జమ చేయాలని, వెల్ఫేర్ పాలక మండలిలో కార్మిక ప్రతినిధులతో పాటు ఏఐటీయూసీకి స్థానం కల్పించాలని కోరారు. ఈ కార్యక్రమంలో భవన నిర్మాణ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు డోన్ రామాంజినేయులు, ఉపాధ్యక్షులు కె.లక్ష్మన్న, నాయకులు ఉజ్జినప్ప, శ్రీనివాసులు పాల్గొన్నారు.

చెత్త నుంచి సంపద సృష్టించే కేంద్రాన్ని పరిశీలించిన అధికారులు.

డిఎల్‌డిఓ, డిప్యూటీ ఎంపీడీవో.

చెత్త నుంచి సంపద సృష్టించే కేంద్రాన్ని పరిశీలిస్తున్న అధికారులు.

అనంతపురం రూరల్, సెప్టెంబర్ 17ప్రభాతవార్త :

అనంత రూరల్ మండలం కందుకూరు గ్రామపంచాయతీలోని చెత్త నుంచి సంపద సృష్టించే కేంద్రాన్ని అదేవిధంగా గ్రామంలో నివసించే ప్రజల నుంచి పంచాయతీ కార్మికులు చేపడుతున్న ఇంటింటి చెత్త సేకరణ పనులను డి యల్ డిఓ నాగ శివలీలా, డిప్యూటీ ఎంపీడీఓ వెంకట నాయుడు,గ్రేడ్ 3 పంచాయతీ కార్యదర్శి మల్లికార్జున బుధవారం ఉదయాన్నేవెళ్లి పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామంలో నివసించే ప్రతి ఇంటి నుంచి పంచాయతీ కార్మికులు ప్రతిరోజు వారి ఇంటి వద్దకు వెళ్లి తడి పొడి చెత్తను వేరువేరుగా సేకరించి సేకరించిన చెత్తను చెత్త నుంచి సంపద సృష్టించే కేంద్రానికి తరలించి అందులో నిలువచేయడంజరుగుతుందన్నారు. అనంతరం వారు చెత్త నుంచి సంపద సృష్టించే కేంద్రానికి వెళ్లి అక్కడ తడి పొడి చెత్త వేరు విధానాన్ని తనిఖీ చేసి వానపాముల నుంచి ఎరువు ఏవిధంగా తయారవుతుందో అనేదాన్ని పరిశీలించారు. ఈకార్యక్రమంలో పంచాయతీ కార్మికులు తదితరులు పాల్గొన్నారు.

సిండికేట్ నగర్‌లో స్మార్ట్ రేషన్ కార్డులు పంపిణీ



కార్డుదారులకు స్మార్ట్ రేషన్ కార్డులు పంపిణీ చేస్తున్న దృశ్యం.

అనంతపురం రూరల్, సెప్టెంబర్ 17 ప్రభాతవార్త :

అనంత రూరల్ మండలం రాచనపల్లి పంచాయతీ సిండికేట్ నగర్ లో రేషన్ డీలర్ కుళ్లాయి బాబు పరిధిలోని కార్డుదారులకు మండల కన్వీనర్ జింక సూర్యనారాయణ, టిడిపి నాయకులు కార్యకర్తలు స్మార్ట్ రేషన్ కార్డులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాప్తాడు ఎమ్మెల్యే పరిటాల సునీత ఆదేశాలమేరకుకార్డుదారులకు రాష్ట్ర ప్రభుత్వం అందించిన నూతన స్మార్ట్ రేషన్ కార్డులను బుధవారం పంపిణీ చేయడం జరిగిందన్నారు. చిన్నంపల్లి లో స్మార్ట్ రేషన్ కార్డులు పంపిణీ. అనంత రూరల్ మండలం చిన్నంపల్లి గ్రామపంచాయతీ లోని రేషన్ కార్డుదారులకు రాప్తాడు నియోజకవర్గం ఎమ్మెల్యే పరిటాల సునీతమ్మ ఆదేశాలాతో చిన్నంపల్లి స్టోర్ డీలర్ సంయుక్త ఇంటిదగ్గర గ్రామ సర్పంచ్ శివ శంకర్, టిడిపినాయకులు కార్యకర్తలుస్మార్ట్,రేషన్,కార్డులుపంపినిచేశారు .ఈకార్యక్రమంలో స్థానిక టిడిపి నాయకులు కార్యకర్తలు కార్డుదారులు పాల్గొన్నారు.

నేడు విద్యుత్ సరఫరాలో అంతరాయం

బత్తలపల్లి సెప్టెంబర్ 17 ప్రభాతవార్త

మండలంలోని డి చెర్లోపల్లి సబ్స్టేషన్ పరిధిలోని గ్రామాలలో లైన్ మరమ్మత్తుల కారణంగా విద్యుత్ సరఫరాలో అంతరాయం ఉంటుందని ఏ ఈ శివయ్య తెలిపారు. బుధవారం ఏఈ శివయ్య మాట్లాడుతూ గురువారం ధర్మవరం లో 33 కేవీ లైన్ మరమ్మత్తుల దృష్ట్యా డి.చెర్లోపల్లి సబ్ స్టేషన్ కింద వున్నా పల్లెలకు గురువారం ఉదయం 9 గంటల నుండి సాయంత్రం 6గంటల వరకు కరెంటు సరఫరాలో అంతరాయం ఉంటుందన్నారు. అందువలన రైతులు అందరు సహకరించాలని కోరారు.

మహిళల ఆరోగ్యమే స్వస్థ్ నారీ సశక్త్ పరివార్ అభియాన్ లక్ష్యం

- ఎద్దులపల్లి పిహెచ్‌సి మెడికల్ ఆఫీసర్ డాక్టర్ సుధాకర్
- ఎద్దులపల్లిలో స్వస్థ్ నారీ సశక్త్ పరివార్ అభియాన్

పౌష్టికాహార ఆవశ్యకత, ఆరోగ్య జాగ్రత్తలను వివరిస్తున్న డాక్టర్ సుధాకర్.

పామిడి, సెప్టెంబర్ 17 ప్రభాతవార్త

పౌష్టికాహార ప్రదర్శనను పరిశీలిస్తున్న డాక్టర్ సుధాకర్

మహిళల ఆరోగ్యమే స్వస్థ్ నారీ సశక్త్ పరివార్ అభియాన్ లక్ష్యమని ఎద్దులపల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం మెడికల్ ఆఫీసర్ డాక్టర్ సుధాకర్ పేర్కొన్నారు. మండల పరిదిలోని ఎద్దులపల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఆవరణలో బుధవారం ప్రధానమంత్రి నరేంద్రమోడీ జన్మదినోత్సవాన్ని పురస్కరించుకుని కేంద్ర ప్రభుత్వం ఆక్టోబర్ 2వ తేది వరకూ ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న స్వస్థ్ నారీ సశక్త్ పరివార్ అభియాన్ కార్యక్రమాన్ని మెడికల్ ఆఫీసర్ డాక్టర్ సుధాకర్ ప్రారంభించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆరోగ్యకరమైన సమాజమే మనందరి లక్ష్యం కావాలన్నారు. ఆరోగ్యంగా ఉంటేనే ఆనందం ఉంటుంది తద్వార దేశం పరిఢవిల్లుతుందని మహిళలే సమాజానికి పట్టుకొమ్మలు అన్న మహాత్మాగాంధీ చెప్పిన మాటల యొక్క సార్థకత స్వాలంబనలో బాగంగా కేంద్ర ప్రభుత్వం స్వస్థ్ నారీ సశక్త్ పరివార్ అభియాన్ వంటి మహత్తర కార్యక్రమానికి శ్రీకారం చుట్టడం శుభపరిణామం అన్నారు. ఐసీడీఎస్ సూపర్‌వైజర్ లక్ష్మినారాయణమ్మ మాట్లాడుతూ మహిళల ఆరోగ్య పరిరక్షణను మెరుగుపరచటం మెరుగైన వైద్యసేవలతో కుటుంబాలను దేశాన్ని శక్తివంతంగా తీర్చిదిద్దాలన్న దృఢమైన సంకల్పంతో స్వస్థ్ నారీ సశక్త్ పరివార్ అభియాన్‌ను రూపొందించటం జరిగిందన్నారు. సిహెచ్ఓ తులసమ్మ, సూపర్‌వైజర్లు శ్రీరామిరెడ్డి, సుధాకర్ మాట్లాడుతూ మహిళలు పిల్లల ఆరోగ్య సంరక్షణ సేవలను బలోపేతం చేయటం, ఆరోగ్యకరమైన కులుంబాలు, సాదికారిత కలిగిన సమాజాన్ని నిర్మించటమే ప్రభుత్వాల ముఖ్యఉద్దేశ్యం అన్నారు. అనంతరం జరిగిన వైద్యశిభిరంలో బిసి. షుగర్, క్యాన్సర్ స్క్రీనింగ్, రక్తహీనత గుర్తించే పరీక్షలు, గర్భణీలకు వైద్య పరీక్షలు, చేపట్టి పౌష్టికాహాలర ఆవశ్యకత ఆరోగ్య జాగ్రత్తలపై వివరించారు. ఇదిలావుండగా ఐసీడీఎస్ వారు ప్రత్యేకంగా ప్రదర్శించిన పౌష్టికాహారానికి సంబందించిన కూరగాయలు, పప్పు దినుసులు, సరుకులను మెడికల్ ఆఫీసర్ డాక్టర్ సుధాకర్, ఐసీడీఎస్ సూపర్‌వైజర్ లక్ష్మినారాయణమ్మ తిలకించారు. ఈకార్యక్రమంలో ఎంఎల్‌హెచ్‌పిలు సురేందర్, రాజేశ్వరి, తిరుపాలబాయి, స్నేహ, ఏఎన్ఎంలు సుఖన్య, ధుర్గాభవాని, మారతమ్మ, ఎంపిహెచ్ఏ బాబూజీనాయక్, ఆరోగ్య, ఆశా, అంగన్‌వాడి కార్యకర్తలు, గర్భవతులు, బాలింతలు, కిశోర బాలికలు తదితరులు పాల్గొన్నారు.

ఎస్సీ, ఎస్టీ ఉద్యోగుల పట్ల మున్సిపల్ కమిషనర్ వైఖరి ఖండిస్తున్నాం

మాట్లాడుతున్న ఎస్సీ, ఎస్టీ సంఘాల నేతలు

అనంతపురం న్యూటౌన్, సెప్టెంబర్ 17 ప్రభాతవార్త

ఎస్సీ, ఎస్టీ ఉద్యోగుల పట్ల మున్సిపల్ కమిషనర్ వ్యవహరిస్తున్న తీరు మార్చుకోవాలని ఎస్సీ, ఎస్టీ సంఘాల నాయకులు మండిపడ్డారు. బుధవారం మున్సిపల్ కార్యాలయం ముందు కమిషనర్ బాలస్వామి దళిత గిరిజన ఉద్యోగుల పట్ల అసభ్యకరంగా ప్రవర్తించడాన్ని ఖండిస్తూ దళిత గిరిజన ప్రజాసంఘాల ఆధ్వర్యంలో ఆందోళన చేపట్టారు. ఈ సందర్భంగా నాయకులు సాకే హరి, నెరమెట్ల ఎల్లన్న,సాకే బాల పెద్దన్న మాట్లాడుతూ.. మున్సిపల్ కార్యాలయంలో ఎస్సీ ఎస్టీల పట్ల చులకన భావంతో వేధింపులకు గురి చేయడం మంచిది కాదన్నారు. బదిలీపై వచ్చిన ఉద్యోగులకు మూడు నెలలైనా జీతాలు పెట్టకుండా ఇబ్బందులకు గురి చేస్తున్నారని వాపోయారు. ఎస్సీ ఎస్టీ ఉద్యోగులకు కేంద్ర ప్రభుత్వం కల్పించిన జీవో 342ను ఏ మాత్రం అమలు పరచడం లేదన్నారు. ఉన్నత ఉద్యోగాలు పొందడానికి స్టడీ సెలవులు అడిగితే ఉద్దేశ పూర్వకంగా ఆపడం ఎంతవరకు సమంజసమన్నారు.శానిటేషన్ ఉద్యోగాల కేటాయింపులో దళితులకు ఏమాత్రం ప్రాధాన్యత లేకుండా చేశారని ఆవేదన చెందారు.గార్బేజి చెత్త తరలింపుకు రవాణా ట్రాక్టర్లను కాకుండా వ్యవసాయ ట్రాక్టర్లను ఎలా పెట్టుకున్నారని ప్రశ్నించారు. చిన్నపాటి సమస్యలకే ఎస్సీ,ఎస్టీలను హింసించే పద్ధతులు కమిషనర్ వ్యవహరిస్తున్నారని జిల్లా కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లి తగిన చర్యలు చేపట్టేలా పోరాటం చేస్తామన్నారు.

కార్యక్రమాన్ని విజయవంతం చేసిన ప్రతి ఒక్కరికి ధన్యవాదాలు

అనంతపురం న్యూటౌన్, సెప్టెంబర్ 17 ప్రభాతవార్త

మీడియాతో మాట్లాడుతున్న బిసిఆర్ దాస్

ఎస్సీ ఎస్టీ పొలికేక ఆర్డిటి ఎఫ్‌సిఆర్ఎ రెన్యువల్ చేయాలని వేలాది మంది వచ్చి భారీ ర్యాలీని నిర్వహించి విజయవంతం చేసిన ప్రతి ఒక్కరికి పేరుపేరునా ఉద్యమ నమస్సులు అందజేస్తున్నాము అని ఎస్సీ ఎస్టీ అఖిలపక్ష పొలికేక అండ్ ఎంఆర్పిఎస్ దాస్ పేర్కొన్నారు. బుధవారం ఆర్‌అండ్‌బిలో ప్రెస్ మీట్‌లో ఎస్సీ, ఎస్టీ అఖిలపక్ష కమిటీ పొలికేక నాయకుడు బిసిఆర్ దాస్, హరి, అక్కులప్ప, ఎల్లన్న, దాశగాని కుళ్లాయప్ప, బుడగ జంగాల అంజి, మాల శ్రీ, ఎరుకల ఉమా, ఆది, సూరి,శివా శీన, నరేష్, రామాంజి, రామకృష్ణ, నర్సింహులు, అంజి నాయక్, శంకర్‌నాయక్, కాంగ్రెస్ రాము, ఎర్రి స్వామి, పాల్గొన్నారు.

రైలు కిందపడి వ్యక్తి ఆత్మహత్య

రైలు కిందపడి వ్యక్తి ఆత్మహత్య చేసుకున్న దృశ్యం

గుత్తి, సెప్టెంబర్ 17 ప్రభాతవార్త

గుత్తి పట్టణంలోని కురవవీధికి చెందిన అబ్బారెడ్డి (53) అనే వ్యక్తి బుధవారం స్థానిక రైల్వేస్టేషన్ సమీపంలో గూడ్స్ రైలు కింద పడి ఆత్మహత్యకు పాల్పడ్డాడు. ఇతను గత కొంతకాలంగా గుండె సంబంధిత వ్యాధితో బాధపడేవాడ. ఈ మేరకు అతడు తన చావుకు ఎవరు బాధ్యులు కారని, తనకున్న వ్యాధి కారణంగానే ఆత్మహత్యకు పాల్పడుతున్నట్లు సూసైడ్ నోట్ రాసి మరణించాడు. ఈ సంఘటనలపై రైల్వే పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

నిర్లక్ష్యాన్ని ప్రదర్శిస్తే చర్యలు తప్పవు

- జడ్పీ సీఈఓ శివశంకర్

ఇంటింటికి చెత్త సేకరణను పరిశీలిస్తున్న జడ్పీ సీఈఓ శివశంకర్.

పామిడి, సెప్టెంబర్ 17 ప్రభాతవార్త

ఎస్‌డబ్ల్యూపీసీ పెడ్లలో తడిచెత్త పొడిచెత్త వేరుగా చేస్తూ వర్మీకాంపోస్టు తయారీ విధానాన్ని ప్రయోగాత్మకంగా అమలు చేస్తున్న క్రమంలో ఇంటింటికి చెత్త సేకరణను పకడ్బందీగా చేపట్టాలని నిర్లక్ష్యాన్ని ప్రదర్శిస్తే చర్యలు తప్పవని జడ్పీ సీఈఓ శివశంకర్ హెచ్చరించారు. మండల పరిదిలోని ఎద్దులపల్లి గ్రామపంచాయతీని బుదవారం సందర్శించిన జడ్పీ సీఈఓ శివశంకర్ ఎస్‌డబ్ల్యూపీసీ షెడ్‌ను పరిశీలించి ఇంటింటికి చెత్త సేకరణ గురించి గ్రామస్థల వద్ద ఆరా తీశారు. ఈసందర్భంగా జడ్పీ సీఈఓ శివశంకర్ మాట్లాడుతూ పరిసరాల పరిశుభ్రతతోనే ప్రజలు ఆరోగ్యవంతమైన జీవితాన్ని గడుపుతారని తెలిపారు. ప్రజారోగ్యాల పరిరక్షణకు అత్యధిక ప్రాధాన్యతను ఇస్తున్న ప్రభుత్వం గ్రామపంచాయతీ వ్యవస్థ ద్వార ఇంటింటికి చెత్త సేకరణ కార్యక్రమానికి శ్రీకారం చుట్టిందన్నారు. ఈకార్యక్రమంలో ఎంపిడిఓ తేజోష్ణ, క్లాప్ మిత్రలు తదితరులు పాల్గొన్నారు.

రాష్ట్రస్థాయి రగ్బీ పోటీలకు ఎంపికైన మానస

విద్యార్థి మానసను అభినందిస్తున్న ఉపాధ్యాయుడు

శింగనమల, సెప్టెంబర్ 17 ప్రభాతవార్త

మండల పరిధిలోని సోదనపల్లి జిల్లా పరిషత్ హైస్కూల్‌లో చదువుతున్న విద్యార్థి మానస రగ్బీ పోటీలలో రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపికైంది. బుధవారం జిల్లా కేంద్రంలోని ఆర్డిటి స్టేడియంలో నిర్వహించిన రగ్బీ పోటీలలో మానస అండర్-14 విభాగాల్లో ప్రతిభ కనబర్చి జిల్లా జట్టుకు ఎంపికైంది. త్వరలో జరిగే రాష్ట్ర స్థాయి పోటీలలో జిల్లా తరుపున ఆడనున్నట్లు పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఎం.సిరాజుద్దీన్, పిడి భయపురెడ్డి తెలిపారు. ఉత్తమ ప్రతిభ కనబర్చిన మానసను ఉపాధ్యాయులు, విద్యార్థులు, గ్రామస్తులు అభినందించారు. భవిష్యత్తులో రాష్ట్రస్థాయి, జాతీయ స్థాయిలో మరింత ప్రతిభ చూపాలని వారు ఆకాంక్షించారు.

కూడేరులో స్వస్థ్ నారీ సశక్త్ పరివార్ అభియాన్ కార్యక్రమం

స్వస్థ్ నారీ సశక్త్ పరివార్ అభియాన్ కార్యక్రమంలోని ఓ దృశ్యం

కూడేరు, సెప్టెంబర్ 17 ప్రభాతవార్త

మండలకేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో బుధవారం భారత ప్రధాన మంత్రి మోడీ జన్మదిన సందర్భంగా స్వస్థ్ నారి సశక్త్ పరివార్ అభియాన్ కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి ప్రోగ్రాం, ఆఫీసర్ నారాయణస్వామి మాట్లాడుతూ.. ఆరోగ్యాకరమైన మహిళలు బలమైన కుంటుంబాల కోసం శిభిరాలు సెప్టెంబర్ 17 తేదీ నుండి అక్టోబర్ 20వ తేదీ వరకు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ముఖ్యంగా 18 సం.పై బడిన క్యాన్సర్, బ్రెస్ట్ క్యాన్సర్, సర్వీక్స్ క్యాన్సర్ లాంటి వ్యాధులు స్క్రీనింగ్ చేయడంజరుగుతుందని, క్యాన్సర్ లాంటి లక్షణాలు ఉంటే వారిని స్పెషలిస్ట్ డాక్టర్స్‌తో చూపించడం జరుగుతుందని తెలిపారు. ప్రాథమిక స్థాయిలో క్యాన్సర్ ను గుర్తించి చికిత్స చేసిన క్యాన్సర్ నయమగునని అన్నారు. ఈ కార్యక్రమం అన్నీ గ్రామ సచివాలయాలలో నిర్వహించబడునని తెలిపారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ యస్. ఉషారాణి, జిల్లా యన్ సిడిసిడి ప్రోగ్రామ్ ఆఫీసర్ డాక్టర్ నారాయణస్వామి, ఎంఎల్‌హెచ్‌పిలు, ఏఎన్ఎంలు, ఆశా వర్కర్లు తదితరులు పాల

04ATP13_04ATP13.qxd 17-09-2025 PM 11:13 Page 1

ఘనంగా శ్రీ విరాట్ విశ్వకర్మ జయంతి వేడుకలు

మాట్లాడుతున్న ఎంపి అంబికా లక్ష్మీనారాయణ

అనంతపురం న్యూటౌన్, సెప్టెంబర్ 17 ప్రభాతవార్త

ప్రపంచపు తొలి వాస్తు శిల్పి సృష్టికర్తగా పేరొందిన శ్రీ విరాట్ విశ్వకర్మ భగవానుని జయంతి వేడుకలు బుధవారం ఉదయం స్థానిక అనంతపురం నగరం గుత్తి రోడ్డులోని శ్రీ పోతులూరి వీరబ్రహ్మేంద్రస్వామి ఆలయ ప్రాంగణంలో రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాల మేరకు విశ్వకర్మ జయంతి వేడుకలను జిల్లా వెనుకబడిన తరగతుల సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో జిల్లా యంత్రాంగం ఘనంగా నిర్వహించింది. ఈ కార్యక్రమానికి ప్రముఖ న్యాయ వాది గురు ప్రసాద్ అధ్యక్షత వహించారు. ముఖ్య అతిథులుగా అనంతపురం పార్లమెంట్ సభ్యులు అంబికా లక్ష్మీనారాయణ, జడ్పీ చైర్మన్ బోయ గిరిజమ్మ, జిల్లా జాయింట్ కలెక్టర్ శివ్ నారాయణ శర్మ, రాష్ట్ర కార్మిక సంక్షేమ బోర్డు చైర్మన్ వెంకట శివుడు యాదవ్, వీర శైవ లింగాయత్ సంక్షేమ అభివృద్ధి కార్పొరేషన్ చైర్మన్ స్వప్న , విశ్వ బ్రాహ్మణ కార్పొరేషన్ డైరెక్టర్ రంగాచారి, డిఆర్ఓ మలోలా, ఆలయ చైర్మన్ మోళి ఆచారి తదితరులు పాల్గొన్నారు. మొదట ముఖ్య అతిథులు శ్రీ పోతులూరి వీరబ్రహ్మేంద్ర స్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి విశ్వకర్మ జయంతి వేడుకల్లో పాల్గొన్నారు. ఆలయ ప్రాంగణం లోని కళ్యాణ మండపంలో జరిగిన సదరు జయంతి కార్యక్రమంలో భాగంగా తొలుత జ్యోతి ప్రజ్వలన చేసి విశ్వకర్మ చిత్రప టానికి పూలమాలలను సమర్పించారు. అనంతరం ముఖ్య అతిథులు ప్రజలందరికీ విశ్వకర్మ జయంతి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా అనంతపురం ఎంపి అంబికా లక్ష్మీనారాయణ మాట్లాడుతూ.. దేవ శిల్పిఅయిన విశ్వకర్మ ఎంతో గొప్ప శిల్పి అని, సకల సృష్టికి మూల కారణమైన దేవశిల్పి, శిల్ప శాస్త్ర, ఇంజ నీరింగ్, నిర్మాణ రంగాలకు ప్రేరణ అయిన శ్రీ విశ్వకర్మ భగవానుని జయంతి వేడుకలను నేడు రాష్ట్ర ప్రభుత్వ ఆధ్వర్యంలో జరుపుకోవడం చాలా సంతోషంగా ఉందని పేర్కొన్నారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు బీసీల అభ్యున్న తికి అనేక కార్యక్రమాలను అమలు చేస్తున్న నేపథ్యంలో వాటిని సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. హిందూ పురాణాల ప్రకారం విశ్వకర్మ స్వయంభుగా, ప్రపంచ సృష్టికర్తగా పరిగణించబడ్డారని తెలిపారు. అనంతరం జాయింట్ కలెక్టర్ మాట్లాడుతూ.. విశ్వ బ్రాహ్మణుల సంక్షేమానికి ప్రభుత్వం అన్ని చర్యలు తీసుకుంటున్నట్లు పేర్కొన్నారు. అలాగే బిసి సంక్షేమాభి వృద్ధికి ప్రభుత్వం చిత్తశుద్ధితో కృషి చేస్తున్నట్లు తెలిపారు. విశ్వకర్మ జయంతి అనేది హిందూ దేవుడు, దైవిక వాస్తు శిల్పి అయిన విశ్వకర్మ పుట్టినరోజున నిర్వహించే పండుగగా తెలిపారు. ప్రతి సంవత్సరం సెప్టెంబర్ 17న ఈ విశ్వకర్మ పూజను జరుపుకోవడం ఆనవాయితీగా వస్తున్నట్లు జాయింట్ కలెక్టర్ తెలిపారు. తెలుగు రాష్ట్రాలలో విశ్వకర్మ జయంతి వేడుకలు ప్రాముఖ్యత కలిగినదని, పారంపరిక కలలను వృత్తులను కాపాడుకోవాలని అనుకునే వారందరికీ విశ్వకర్మ శాశ్వత స్ఫూర్తిదాతగా నిలుస్తున్నారని జాయింట్ కలెక్టర్ తెలిపారు. ప్రభుత్వ ప్రోత్సాహకాలనీ విశ్వ బ్రాహ్మణులు సద్వినియోగం చేసుకోవాలని పేర్కొన్నారు. అంతకుముందు జడ్పీ చైర్మన్ బోయ గిరిజమ్మ మాట్లాడుతూ.. తెలుగు సంస్క ృతిలో విశ్వకర్మ ప్రాముఖ్యత ఎంతో ఉందన్నారు. ముఖ్యంగా వేద, పురాణ, శిల్పశాస్త్ర గ్రంధాలలో విశ్వకర్మ ఉల్లేఖనలు, ఆయన యొక్క విశ్వ జనీన ప్రాధాన్యతను చాటి చెబుతున్నట్లు తెలిపారు. విశ్వకర్మ చేసిన పనులు చరిత్రలో చిరస్థాయిగా నిలుస్తాయన్నారు. దేవతల మందిరాలు, యజ్ఞ వేదికలు, రథాలు,మండపాల నిర్మాణాలు లాంటి అనేక పనులు చేసి విశ్వకర్మ భావితరాలకు ఆదర్శంగా నిలిచారని జెడ్పీ చైర్మన్ పేర్కొన్నారు. అలాగే కార్యక్రమంలో పాల్గొన్న పలువురు ప్రముఖులు విశ్వకర్మ ప్రాధాన్యత గురించి వివరించారు. అనంతరం బీసీ సంక్షేమ వసతి గృహాల్లోని విద్యార్థినీల సాంప్రదాయ నృత్య రూపకం ఆహూతలను ఎంతగానో ఆకట్టుకున్నాయి. ఈ సందర్భంగా ముఖ్య అతిథులు విద్యార్థులకు జ్ఞాపికలను అందజేసి అభినందించారు. ఈ కార్యక్రమంలో జిల్లా బీసీ సంక్షేమ శాఖ అధికారిణి కుష్బూ కొఠారి , బీసీ కార్పొరేషన్ ఈడీ సుబ్రహ్మణ్యం, అసిస్టెంట్ వెల్ఫేర్ ఆఫీసర్‌లు సుభాషిని, గంగాద్రి, జిల్లా సమాచార పౌర సంబంధాల అధికారి ఏ, బాలకొండయ్య, అర్బన్ తాసిల్దార్ హరిప్రసాద్, జిల్లా పరిశ్రమల శాఖ జనరల్ మేనేజర్ శ్రీనివాస్ యాదవ్, బీసీ వెల్ఫేర్ జిల్లా కార్యాలయం పర్యవేక్షకులు ఆంజనేయులు, నాయి బ్రాహ్మణ కార్పొరేషన్ డైరెక్టర్ కొండన్న, మాల కార్పొరేషన్ డైరెక్టర్ కమలమ్మ స్కిల్ డెవలప్మెంట్ అధికారి ప్రతాప్ రెడ్డి, ఎస్సార్ నాగభూషణం, సరిపుటి రమణ, వెంకటేశ్వర్లు, పలువురు వార్డెన్లు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

రాష్ట్ర డిజిపిని కలిసిన జిల్లా ఎస్‌పి

రాష్ట్ర డిజిపి హరీష్ కుమార్ గుప్తాకు పుష్ప గుచ్చం అందిస్తున్న జిల్లా ఎస్పీ సతీష్ కుమార్

పుట్టపర్తి, సెప్టెంబర్ 17, ప్రభాతవార్త

రాష్ట్ర డీజీపీ శ్రీ హరీష్ కుమార్ గుప్తాను శ్రీ సత్య సాయి జిల్లా నూతన ఎస్పీ సతీష్ కుమార్ మర్యాద పూర్వకంగా కలుసు కున్నారు. బుధవారం విజయవాడలోని డీజీపీ కార్యాలయంలో డి జి పిని మర్యాదపూర్వకం గా కలిసి పుష్పగుచ్చం అందజేశారు. అనంతరం కొద్దిసేపు ముచ్చటించి లా అండ్ ఆర్డర్ సమస్యలపై పలు సూచనలు, సలహాలు ఇచ్చినట్లు తెలుస్తున్నది.

సాంకేతికతకు మూల పురుషుడు విశ్వకర్మ

జిల్లా జాయింట్ కలెక్టర్ అభిషేక్ కుమార్

పుట్టపర్తి(కలెక్టరేట్), సెప్టెంబర్ 17, ప్రభాతవార్త

సాంకేతికతకు మూలపురుషుడు విశ్వకర్మ అని జిల్లా జాయింట్ కలెక్టర్ అభిషేక్ కుమార్ పేర్కొన్నారు. బుధవారం కలెక్టరేట్ లోని మినీ కాన్ఫరెన్స్ హాలులో.. జిల్లా బీసీ వెల్ఫేర్ శాఖ ఆధ్వర్యంలో, జిల్లా జాయింట్ కలెక్టర్ అభిషేక్ కుమార్ అధ్యక్షతన శ్రీ విరాట్ విశ్వకర్మ జయంతి వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమంలో ముందుగా విశ్వకర్మ చిత్రపటానికి జిల్లా జాయింట్ కలెక్టర్ అతిథులతో కలిసి.. పూల మాలు వేశారు.ఈ సందర్భంగా జిల్లా జాయింట్ కలెక్టర్ అభిషేక్ కుమార్ మాట్లాడుతూ, ప్రపంచ తొలి వాస్తు శిల్పి, సృష్టికర్తగా ప్రవచనకారులు దేవశిల్పి విశ్వకర్మను ప్రస్తావించడం జరిగిందన్నా రు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల ఆదేశాల మేరకు.. ప్రపంచపు తొలి వాస్తుశిల్పిగా, సృష్టి కర్తగా పేరు గాంచిన విశ్వకర్మ భగవానుని జన్మదినాన్ని ప్రతి ఏడాది సెప్టెంబర్ 17న "విశ్వకర్మ జయంతి"గా జరుపుకోవడం జరుగుతోందన్నారు. విశ్వకర్మ పూజ రోజు హిందువులలో గొప్ప మతపరమైన ప్రాముఖ్యతను కలిగి ఉందన్నారు. భగవంతుడు శివుని త్రిశూలం, ఇంద్రుని వజ్రాయుధం మరియు విష్ణువు యొక్క సుదర్శన చక్రంతో సహా దేవతలకు అనేక అద్భుతమైన ఆయుధాలకు సృష్టికర్త అని అనేక గ్రంధాల్లో విశ్వకర్మ ప్రాశస్త్యాన్ని ప్రస్తావించడం జరిగిందన్నారు. విశ్వబ్రాహ్మణ అని కూడా పిలువబడే విశ్వకర్మ సంఘం భారతదేశంలోని ఒక గొప్ప సామాజిక సమూహంగా.. అందులో ఉప సమూహాలైన కమ్మరి, వడ్రంగి, కాంస్య కమ్మరులు, శిల్పులు మరియు స్వర్ణకారులు మొదలైన కులవృత్తుల వారందరినీ విశ్వకర్మ వారసులుగా ప్రస్తావిస్తూ.. వారి కుటుంబాలను ఆర్థికంగా, సామాజికంగా అభివృద్ధి చేసే క్రమంలోకేంద్ర ప్రభుత్వం విశ్వకర్మ యోజన పథకం ద్వారా.. లక్ష రూపాయల రుణాన్ని అందించడం జరుగుతోందన్నారు. ప్రభుత్వం అందిస్తున్న ఈ అవకాశాన్ని అర్హులైన ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని జిల్లా ప్రజలకు సూచించారు. ఈ కార్యక్రమంలో ఇన్చార్జి డిఆర్ఓ సూర్యనారాయణ రెడ్డి ,ఎస్ డి సి రామసుబ్బయ్య , బీసీ వెల్ఫేర్ ఆఫీసర్ రాజేంద్ర కుమార్ రెడ్డి , జిఎండిఏసి నాగరాజు, డి ఎస్ డి ఓ ఉదయభాస్కర్, మున్సిపల్ కమిషనర్ క్రాంతి కుమార్ , వివిధ కుల సంఘాల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

విశ్వకర్మ చిత్రపటానికి పూజలు నిర్వహిస్తున్న జాయింట్ కలెక్టర్ అభిషేక్ కుమార్

విద్యార్థులకు ఉద్యోగాల కల్పనే లక్ష్యం

- విసి సుదర్శన్‌రావు

విద్యార్థులతో జెఎన్‌టియుఏ విసి సుదర్శన్‌రావు

అనంతపురం సిటీ, సెప్టెంబర్ 17 ప్రభాతవార్త

జెఎన్‌టియుఏలో విద్యను అభ్యసించిన ప్రతి విద్యార్థి ఉద్యోగాల కల్పనే లక్ష్యంగా జెఎన్‌టియుఏ కృషి చేస్తోందని విసి సుదర్శన్‌రావు పేర్కొన్నారు. జెఎన్‌టియుఏలో విద్యనభ్యసించిన విద్యార్థులకు జులై, ఆగస్టు నెలల్లో నిర్వహించిన ప్రాంగణ నియామకాలలో ఉద్యోగాలు పొందిన విద్యార్థులను జెఎన్‌టియుఏ విసి సుదర్శన్‌రావు, రిజిస్ట్రార్ కృష్ణయ్యతో కలిసి అభినందించారు. పలు ప్రముఖ కంపెనీల ద్వారా అత్యధిక వార్షిక వేతనంతో ప్రాంగణ నియామకాలు పొందిన విద్యార్థులు విసి సుదర్శన్‌రావును కలిశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ప్రాంగణ నియామకాలు పొందిన విద్యార్థులు తమ ఫీడ్ బ్యాక్‌ను జూనియర్ విద్యార్థులకు సూచనలు చేయాలని సూచించారు. అదే విధంగా ఉద్యోగాలు రాని విద్యార్థులు మరింత కష్టపడి వారి సామర్థ్యాన్ని పెంపొందించుకోవాలని సూచించారు. కార్యక్రమంలో రిజిస్ట్రార్ కృష్ణయ్య, డైరెక్టర్ ఆఫ్ ఇండస్ట్రీయల్, ప్లేస్‌మెంట్ డా.కిరణ్మయి, కళాశాల ప్రిన్సిపాల్ చెన్నారెడ్డి, వైస్ ప్రిన్సిపాల్ వసుంధర, ప్రాంగణనియామకాల అధికారి శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు.

అలరించిన మలేషియా భక్తుల సంగీత విభావరి

గీతాలను ఆలపిస్తున్న విదేశీ భక్తులు. ,వస్త్రాలను సమర్పిస్తున్న ట్రస్టు సభ్యులు

పుట్టపర్తి రూరల్ సెప్టెంబర్ 16 ప్రభాతవార్త :

ఆధ్యాత్మిక కేంద్రమైన పుట్టపర్తి ప్రశాంతి నిలయంలో మలేషియా కు చెందిన సాయి భక్తుల నిర్వహించిన సంగీత విభావరి భక్తులను ఎంతగానో ఆకట్టుకుంది. సత్యసాయి గ్లోబల్ కౌన్సిల్ పరిధిలోని జోన్ 5 కు చెందిన మలేషియా దేశం నుండి 200 మందికి పైగా సత్యసాయి భక్తులు పుట్టపర్తికి విచ్చేశారు. ఈ సందర్భంగా ప్రశాంతి నిలయంలో ఉదయం వేదమంత్రోచ్చారణలతో వారి కార్యక్రమాన్ని ప్రారంభించారు అనంతరం సత్యసాయిని కీర్తిస్తూ ప్రత్యేక భజనలను ఆలపించారు. తిరిగి సాయంత్రం మలేషియా సత్యసాయి సేవా సంస్థల జాతీయ అధ్యక్షుడు శ్రీ నరసింగరావు ప్రసంగంతో కార్యక్రమం ప్రారంభమైంది. ఆయన మాట్లాడుతూ సత్యసాయి సేవా సంస్థల ద్వారా మలేషియాలో నిర్వహిస్తున్న సేవలను వివరించారు. అనంతరం మలేషియా భక్తులు అద్భుతమైన సంగీత విభావరి కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాశ్చాత్య సంగీతాన్ని మేళవింపు చేసుకుని సత్యసాయి శతజయంతి వేడుకల ప్రత్యేక గీతాన్ని సంగీత వాయిద్య పరికరాల ద్వారా ప్రదర్శించారు. ఈ ప్రదర్శన చూపరులను భక్తులను ఎంతగానో ఆకట్టుకుంది. తదుపరి మధుర స్మరణం అనే ఒక నాటికను ప్రదర్శించారు. అనంతరం ప్రస్తుత సభ్యులు వారికి నూతన వస్త్రాలను బహూకరించారు. ఈ కార్యక్రమంలో విదేశీ భక్తులతో పాటు, సత్య విద్యార్థులు సేవాదళ్ సభ్యులు పాల్గొన్నారు.

జోడెద్దులు సంక్షేమం, అభివృద్ధిని పరుగులు పెట్టిస్తున్నారు

- ఎమ్మెల్యే రాజు, రాష్ట్ర టిడిపి ఉపాధ్యక్షులు గుండుమల తిప్పేస్వామి నియోజకవర్గ రూపురేఖలు మారుస్తున్నారు - సమస్యలు ఎక్కడుంటే అక్కడికి వాలిపోతున్నారు

అగళి, సెప్టెంబర్ 17 ప్రభాతవార్త

మడకశిర నియోజకవర్గంలో జోడెద్దులుగా పేరు పొందిన ఎమ్మెల్యే, టిటిడి మెంబర్ ఎంఎస్.రాజు, రాష్ట్ర టిడిపి ఉపాధ్యక్షులు గుండుమల తిప్పేస్వామి ఆధ్వర్యంలో నియోజకవర్గాన్ని అభివృద్ధి సంక్షేమంలో పరుగులు పెట్టిస్తున్నారు. ఎమ్మెల్యే రాజు, సమస్యలు ఎక్కడుంటే అక్కడికి వాలిపోతున్నారు. ఎమ్మెల్యే అయిన వెంటనే కూటమి ప్రభుత్వం డిఎస్సి నోటిఫికేషన్‌ను విడుదల చేసింది. వెనుకబడిన మడకశిర ప్రాంతంలో బిఎడ్, డిఎడ్ చదువుకున్న నిరుద్యోగులకు కోచింగ్ సెంటర్లు ఇక్కడ లేవని ఎమ్మెల్యే చొరవ తీసుకుని తన సొంత డబ్బులు ఖర్చు చేసికోచింగ్ సెంటర్ ఏర్పాటు చేశారు. నియోజకవర్గంలో పేదలకు ప్రమాదాలు జరిగినా, ప్రమాదకరమైన రోగాలు సోకి ఇంటికే పరిమితమైన వారి కోసం పదుల సంఖ్యలో మంది రోగులకు ఆర్థిక సాయం అందజేశారు. పేద విద్యార్థులకు కంప్యూటీర్ల కొనుగోలు ఆర్థిక సాయం అందించారు. వీరిద్దరి చొరవ వల్ల మడకశిర నియోజకవర్గం అభివృద్ధి, సంక్షేమంలో దూసుకుపోతోంది. మడకశిర నియోజకవర్గానికి ఎమ్మెల్యే, మాజీ ఎమ్మెల్సీ గుండుమల తిప్పేస్వామి ఇద్దరు కలిసి ప్రత్యేకంగా డిఫెన్స్(ఆయుధ కర్మాగారం) పరిశ్రమను దాదాపు 1200 కోట్లతో శ్రమ పడి తీసుకొచ్చారు. అదే విధంగా మడకశిరలో 1.197 కోట్లతో హెఎఫ్‌సిఎల్ (టెలీకం రంగానికి సంబంధించి)న పరిశ్రమను తీసుకొచ్చారు. దీంతోపాటు పిఏబిఆర్ నుంచి కృష్ణ నీటి వాడకం కోసం ప్రత్యేకంగా రాళ్లపల్లి, రత్నగిరిలకు రిజర్వాయర్‌లను మంజూరు చేయడంతోపాటు నాలుగు లైన్ల రహదారి (4లైన్ రోడ్డు) కొడికొండ నుంచి వయా మడకశిర, రొళ్ల, అగళి మండలాల మీదుగా కర్ణాటక రాష్ట్రం శిర వరకు మంజూరు చేయించారు. ఆంధ్రప్రదేశ్‌లో 175 నియోజకవర్గాల్లో ఎక్కడ లేని విధంగా మాజీ ఎమ్మెల్సీ గుండుమల తిప్పేస్వామి, గతంలో తెలుగుదేశం పార్టీ అధికారంలో ఉన్నప్పుడు రొళ్ల, గుండుమల, గుడిబండలో గురుకుల కాలేజీలతోపాటు హాస్టళ్లను మంజూరు చేయించారు. వీరిద్దరి కాంబినేషన్‌లో నియోజకవర్గం అభివృద్ధి సంక్షేమానికి మారుపేరుగా మారుతోంది. తెలుగుదేశం ప్రభుత్వం ఎన్నికల్లో ఇచ్చిన సూపర్ సిక్స్ హామీలతో పని లేకుండా వీరు నియోజకవర్గాన్ని అభివృద్ధి పతంలో పరుగులెత్తిస్తున్నారు. 3 వేల పెన్షన్ 4 వేలకు పెంచడం, అన్నదాత ఆర్థిక సాయాన్ని 20వేలను విడుదల వారీగా రైతుల ఖాతాల్లో జమా చేయడం, మహిళలకు ఉచిత గ్యాస్ సిలెండర్లు, మహిళా శక్తి ద్వారా స్త్రీకు ఉచిత ఆర్టిసి బస్సు ప్రయాణం, తల్లికి వందనం కింద ఎంత మంది పిల్లలు ఉంటే అందరికీ 13000 ప్రకారం ఆర్థిక సాయం చేయడం, పేదలకు 5 రూపాయలకే కడుపు నిండా భోజనం పెట్టడం లాంటివి కాక వీరు ప్రత్యేకంగా వెనుకబడిన మడకశిర అభివృద్ధికి నిరంతరం శ్రమిస్తున్నారని, నియోజకవర్గ ప్రజలు చర్చించుకుంటున్నారు. ఇలాంటి నాయకులు మనకు అవసరమని, రాబోయే రోజుల్లో కూడా తమ ఆశీర్వాదం వీరిపై ఉంటుందని అంటున్నారు.

ఎమ్మెల్యే రాజు, రాష్ట్ర టిడిపి ఉపాధ్యక్షులు గుండుమల తిప్పేస్వామి

హంద్రీనీవా ప్రాజెక్టు నిర్మాణం, కుందుర్పి బ్రాంచ్ కెనాల్ ద్వారా చెరువులకు ఎత్తిపోతల పథకం పై చర్చా గోష్టి

వైసిపి సమన్వయకర్త తలారి రంగయ్య విశ్రాంత వ్యవసాయ శాస్త్రవేత్త వీరయ్య చౌదరి మధ్య ఆసక్తికరమైన చర్చ

వైసిపి సమన్వయకర్త తలారి రంగయ్య, విశ్రాంత వ్యవసాయ శాస్త్రవేత్త వీరయ్య చౌదరి చర్చిస్తున్న దృశ్యం

కళ్యాణదుర్గం సెప్టెంబర్ 17 ప్రభాతవార్త

అనంతపురం కరువు జిల్లాకు వర ప్రసాదిని అయినా హంద్రీనీవా సుజల స్రవంతి ప్రాజెక్టు నిర్మాణం, కళ్యాణదుర్గం కరువుకు శాశ్వత పరిష్కారంగా రూపొందించిన కుందుర్పి బ్రాంచ్ కెనాల్ ద్వారా 114 చెరువులకు సాగునీరు అందించే అంశంపై వైసిపి సమన్వయకర్త, డి ఆర్ డి ఏ విశ్రాంత పిడి, వ్యవసాయ శాఖలో సుదీర్ఘకాలం పనిచేసిన విశ్రాంత వ్యవసాయాధికారి వీరయ్య చౌదరి మధ్య ఆసక్తికరమైన చర్చ గోష్టి జరిగింది. ఈ సందర్భంగా వీరయ్య చౌదరి మాట్లాడుతూ హంద్రీనీవా ఎత్తిపోతల పథకానికి 650 మెగావాట్ల విద్యుత్ అవసరమవు తుందని, ఈ విధానం వల్ల కేవలం 27 మాత్రమే ఫీజిబిలిటీ ఉంటుందని అభిప్రాయపడ్డారు. ఎత్తిపోతల ద్వారా సాగునీటిని అందించడం ప్రభుత్వానికి ఖర్చుతో కూడిన నిర్మాణమని అన్నారు. ఈ సందర్భంగా తలారి రంగయ్య మాట్లాడుతూ రాయలసీమ జిల్లాలలో ఎక్కువ శాతం నీరు సముద్రం పాలు అవుతోందని భూములు బీళ్లుగా ఉంటున్నాయని, సముద్రానికి నీళ్లు పంట పొలాలు బీళ్ళు లాగా సాగునీటి పథకాలు సాగుతున్నాయని అభిప్రాయపడ్డారు. కరువు జిల్లా అనంతలో అత్యంత వెనుకబడిన ప్రాంతమైన కళ్యాణదుర్గంలో వ్యవసాయం లాభసాటిగా లేకపోవడంతో అనేకమంది రైతులు, రైతు కూలీలు వలసలు వెళ్లిన దుస్థితి ఉందని, ఈ పరిస్థితిని నివారించేందుకు 114 చెరువులకు సాగునీరు అందించే కుందుర్పి బ్రాంచ్ కెనాల్ పథకం రూపకల్పన చేసిన నిర్మాణం కోసం పట్ల ప్రజలు, రైతులు ఆసక్తిగా ఎదురు చూస్తున్నారన్నారు. హంద్రీనీవా సుజల స్రవంతి ప్రాజెక్టు పాలక ప్రభుత్వం ప్రత్యేక చర్యలు తీసుకోవాలని, కరువు జిల్లాకు సాగునీటి ప్రయోజనాలు అందించడంలో చొరవ చూపాలని అభిప్రాయపడ్డారు.

శరన్నవరాత్రి ఉత్సవాలను ఘనంగా నిర్వహిస్తాం

-లేపాక్షి ఆలయ కమిటీ చైర్మన్ కరణం రామానందన్

-ఉత్సవాలకు అందరూ సహకరించాలి - రాష్ట్ర టూరిజం శాఖ డైరెక్టర్ జయప్ప

కార్యక్రమంలో మాట్లాడుతున్న రామానందన్, జయప్ప

టూరిజం శాఖ డైరెక్టర్‌ను సన్మానిస్తున్న ఆలయ కమిటీ చైర్మన్

లేపాక్షి, సెప్టెంబర్ 17 ప్రభాతవార్త

లేపాక్షి వీరభద్ర ఆలయంలో శరన్నవరాత్రి ఉత్సవాలను ఘనంగా నిర్వహిస్తామని బుధవారం జరిగిన సమీక్షా సమావేశంలో ఆలయ చైర్మన్ కరణం రామానందన్ తీర్మానించారు. దీంతో గ్రామ పెద్దలు ఉత్సవాల నిర్వహణకు సంపూర్ణ మద్దతును ప్రకటించారు. ఈ సందర్భంగా చైర్మన్ మాట్లాడుతూ గత ఏడాది కంటే ఈ ఏడాది శరన్నవరాత్రి ఉత్సవాలను అందరి సహకారంతో ఘనంగా నిర్వహించడం జరుగుతుందన్నారు. శరన్నవరాత్రి ఉత్సవాల్లో 11 రోజులపాటు అమ్మవారికి వివిధ అలంకరణలు చేయడం జరుగుతుందన్నారు. భక్తుల దర్శనానికి ఎలాంటి సమస్యలు తలెత్తకుండా వాలంటీర్లను నియమిస్తామని పేర్కొన్నారు. ఉత్సవాల సందర్భంగా ఆలయంలో లైటింగ్ ఏర్పాట్లపై పూర్తిగా చర్చించారు. 11 రోజులపాటు అన్నదాన కార్యక్రమాన్ని కూడా ఆలయం ముందు నిర్వహించే విధంగా తగిన చర్యలను తీసుకోవడం జరుగుతుందని చైర్మన్ తెలిపారు. రాష్ట్ర టూరిజం శాఖ డైరెక్టర్ ఈడిగ జయప్ప మాట్లాడుతూ ఉత్సవాల నిర్వహణకు అందరూ సహకరించాలని సూచించారు. అనంతరం టూరిజం శాఖ డైరెక్టర్ జయప్పను ఆలయ మర్యాదలతో చైర్మన్ రామానందన్ ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో ఈఒ నరసింహమూర్తి, టిడిపి మండల కన్వీనర్ అభిలాష్, మాజీ ఎంపిపి ఆనంద్‌కుమార్, సూర్యప్రకాష్, నాగరాజు, శివశంకర్, బిజెపి నాయకులు నరసింహమూర్తి, ఆదిమూర్తి, జనసేన మండల అధ్యక్షుడు బాలాజీ, ఆలయ అర్చకులు లక్ష్మీనరసింహశర్మ, గ్రామస్తులు, తదితరులు పాల్గొన్నారు.

నేడు ఉరవకొండలో 'ఓట్ చోర్ గద్ది చోర్' సంతకాల సేకరణ

-హాజరుకానున్న డీసీసీ అధ్యక్షులు వై.మధుసూదన్‌రెడ్డి

ఉరవకొండ, సెప్టెంబర్ 17 ప్రభాతవార్త

నియోజకవర్గ కేంద్రమైన ఉరవకొండ పట్టణంలో గురువారం ఉదయం 9.30 గంటలకు కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో పార్టీ అగ్రనేత రాహుల్ గాంధీ చేపట్టిన 'ఓట్ చోర్ గద్ది చోర్' పోరాటానికి మద్దతుగా ప్రజల నుండి సంతకాల సేకరణ కార్యక్రమం జరుగుతుందని నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ బుధవారం ఒక ప్రకటనలో తెలిపింది. పట్టణంలోని స్థానిక కవితా హోటల్ కూడలిలో జరిగే సంతకాల సేకరణ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు వై.మధుసూదన్‌రెడ్డి పాల్గొంటారని తెలిపింది. నియోజకవర్గంలోని ఐదు మండలాలకు చెందిన కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు తరలిరావాలని పార్టీ పిలుపునిచ్చింది.

స్వస్తినారి స్వసక్తి పరివార్ అభియాన్ ఘనంగా ప్రారంభం

శ్రీ సత్యసాయి జిల్లా (వైద్య ము) సెప్టెంబర్ 17 ప్రభాతవార్త:

సత్యసాయి జిల్లా పుట్టపర్తి ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో స్వస్తినారి స్వసక్తి పరివార్ అభియాన్ కార్యక్రమాన్ని జాయింట్ కలెక్టర్ అభిషేక్ కుమార్ బుధవారం అట్టహాసంగా ప్రారంభిం చారు.ఈ కార్యక్రమం రాష్ట్ర నోడల్ ఆఫీసర్, అడిషనల్ డైరెక్టర్ డాక్టర్ అనిల్ కుమార్ ఆధ్వర్యంలో జరిగింది.కార్యక్రమంలో భాగంగా జాయింట్ కలెక్టర్ 8వ జాతీయ పోషణ పోస్టర్లను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా జాయింట్ కలెక్టర్ మాట్లాడు తూ, మహిళలు, పిల్లల ఆరోగ్య పరిరక్షణతో పాటు పౌష్టికాహా రం ప్రాముఖ్యతపై ప్రతి ఒక్కరికీ అవగాహన పెంచుకోవాల్సిన అవసరం ఉందని ఆయన సూచించారు.జిల్లా వైద్య ఆరోగ్య శాఖ, మహిళా శిశు సంక్షేమ శాఖ సంయుక్తంగా నిర్వహించిన ఈ కార్యక్రమంలో, ప్రధానమంత్రి నరేంద్ర మోడీ, రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు సందేశాలను ప్రజలకు తెలియజేశారు. అనంతరం ఆభాకార్డులు, పీఎంజేఏవై కార్డుల నమోదు కార్యక్రమం నిర్వహించగా, వైద్య శిబిరంలో స్థానిక ప్రజలకు బిపి, షుగర్, క్యాన్సర్ తదితర పరీక్షలు చేయడం జరిగింది.పోషణ్ మా మాసోత్సవాలలో భాగంగా మహిళా శిశు సంక్షేమ శాఖ వారు వివిధ రకాల పౌష్టికాహార పదార్థాలను ప్రదర్శించారు. అలాగే "ఒక తల్లి - ఒక మొక్క" కార్యక్రమంలో భాగంగా ఆసుపత్రి ప్రాంగణంలో మొక్కలు నాటారు.ఈ కార్యక్రమం ద్వారా పౌష్టికాహారం ప్రాముఖ్యత, మహిళా - శిశు సంక్షేమ సేవలపై ప్రజల్లో విశేషమైన అవగాహన కల్పించబడింది. కార్యక్రమంలో జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి ఫైరోజా బేగం, స్థానిక ఆర్డీఓ సువర్ణ, మహిళా శిశు సంక్షేమ శాఖ ప్రాజెక్ట్ డైరెక్టర్ ప్రమీల, డిప్యూటీ డీఎంహెచ్ఓలు డాక్టర్ మంజువాణి, డాక్టర్ నాగేంద్ర నాయక్, డాక్టర్ సునీల్, ఎన్టీఆర్ వైద్యసేవ జిల్లా అధికారి శ్రీదేవి, డిపిహెచ్ఎన్ఓ వీరమ్మ, డెమో బాబా ఫక్రుద్దీన్ తో పాటు వైద్య అధికారులు, సూపర్వైజర్లు, ఏఎన్ఎంలు, అంగన్వాడీ కార్యకర్తలు, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

స్వస్తినారి స్వశక్తి అభియాన్ కార్యక్రమం ప్రారంభిస్తున్న జాయింట్ కలెక్టర్, పోస్టర్లను ఆవిష్కరిస్తున్న దృశ్యం.

రక్త ప్రదాత...మంజుల వెంకటేష్

-మోడీ జన్మదినం సందర్భంగా 80వ సారి రక్తదానం

గుంతకల్లు, సెప్టెంబర్ 17 ప్రభాతవార్త

ఆపదలో వున్న సాటి మనిషికి రక్తదానం ప్రాణదానంతో సమానం. కొంతమందిలో ఇంకా అపోహలు వుండడంతో అత్యవసర సమయాల్లో రక్తం ఇవ్వడానికి ముందుకు రావడం లేదు. కానీ ఆ నలుగురు సేవాసమితి వ్యవస